بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

మసీహ్ మౌవూద్ సంచిక

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ


# బదర్

వార పత్రిక

Weekly
**BADAR** Qadian
Telugu

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి
6
సంచిక
9-10
వార్షిక చందా
500/-రూ॥

POSTAL REG NO GDP-38/2020-2022. 04 -11 మార్చి 2021 క్రీ, శ. 19-26 రజబ్ 1442 హి, ఖ. 04-11 అమాన్ 1400 హి, శ.


اِذۡ بَعَثَ اللّٰہُ تَعَالٰی الۡمَسِیۡحَ ابۡنَ مَرۡیَمَ
فَیَنۡزِلُ عِنۡدَ الۡمَنَارَۃِ الۡبَیۡضَآءِ شَرۡقِیَّ دِمَشۡقَ

అల్లాహ్ తాలా మసీహ్ ఇబ్నే మరియంను దిమిష్కస్‌కు తూర్పు దిశలో ఉన్నటు వంటి ఒక తెల్లటి మినారహ్ వద్ద అవతరింపజేయును. (ముస్లిం కితాబుల్ ఫతన్, బాబ్ జ్జికరు ద్దజ్జాల్).

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:- పంజాబ్ రాష్ట్రములోని గుర్దాస్ పూర్ జిల్లాలో ఉన్నటు వంటి ఖాదియాన్ గ్రామము దిమష్కస్‌కు పూర్తిగా తూర్పు దిశలో ఉంటుంది. దీని ద్వారా తెలియునది ఏమనగా ఇక్కడి మినారహ్ తుల్ మసీహ్ కూడ దిమిష్కస్‌కు తూర్పు దిశలోనే ఉన్నది. (మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3)





మస్జిద్ ముబారక్ (ఖాదియాన్)



మస్జిద్ అఖ్సా (ఖాదియాన్)



మస్జిద్ దారుస్సలాము (సౌత్ హాల్, యు.కే)



బైతుల్ ఆఫియత్ (అల్మేరే, హాలాండ్)



మస్జిద్ బైతున్నసీర్ (ఆగస్ బర్గ్, జర్మని)



మస్జిద్ మహ్మూద్ (స్వీడన్)




మస్జిద్ ముబారక్ (వేజ్‌బాదాన్, జర్మనీ)



మస్జిద్ బైతుల్ ముఖీత్ (వస్సాల్, యు.కే)

అంతర్జాతీయ్య అహ్మదియ్య జమాఅత్ నేడు ప్రపంచ 213 దేశాలలో స్థిరపడింది. అల్‌హందులిల్లాహ్.
ప్రపంచంలోని వివిధ దేశాలలో అహ్మదియ్య జమాఅత్ నిర్మించిన కొన్ని మస్జిద్‌ల అందమైన దృశ్యాలు.

## విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 01 |
| పవిత్ర ఖుర్ఆన్ | 02 |
| హదీస్ | 02 |
| ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 03 |
| "మినారహ్ తుల్ మసీహ్ నిర్మాణం మరియు చారిత్రాత్మక ఘట్టము, చందా దారుల పేర్ల పట్టిక." | 04 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పక్షంలో వ్యాకరణ మరియు ధార్మిక చర్చలలో దైవ సహాయ సహకారముల విశ్వాస ఘరిత విషయాలు. | 11 |
| సూర్యచంద్ర గ్రహాల భవిష్యవాణి రూపంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శన. | 14 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్య నిదర్శన వారి రచనల ఆధారముగా | 16 |


لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

### హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బహుమాన పోటి:-

**ప్రతి వ్యతిరేకిని పోటికి పిలిచాము మేము:**

اِنَّ السُّمُوْمَ لَشَرُّ مَا فِی الْعَالَمِ ✡ شَرَّ السُّمُوْمِ عَدَاوَةُ الصُّلَحَاءِ

### సిర్రుల్ ఖిలాఫహ్ పుస్తకపు తప్పులను చూపించినచో ప్రతి తప్పుకు ఒక రూపాయి నగదు బహుమానం:

ఇంతకు ముందు మేము ప్రస్తావించిన విషయమేమనగా, మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీకి సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఒక ప్రత్యేకమైన శత్రుత్వం ఉండేది. వారు బరాహీనే అహ్మదియ్యను గూర్చి తమ అభిప్రాయమును వ్యక్తపరిచారు. వారు తమ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తూ ఎంతో గొప్ప పదాలలో సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను మరియు హుజూర్ (అ) రచించిన ఆ గ్రంథము బరాహీనే అహ్మదియ్యను ప్రశంసించారు. కాని వాస్తవం ఏమనగా, సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రాచుర్యం మరియు బరాహీనే అహ్మదియ్య పేరుపొందుటకు కారణం ముహమ్మద్ హుస్సేన్ అభిప్రాయ ప్రకటన మాత్రం కాదు. బరాహీనే అహ్మదియ్య అంతగా ప్రాచుర్యం పొందుటు గల కారణం అందులో పేర్కొన్న మనస్సును ఆకట్టుకునే బలమైన ఆధారాలు. అదే విధముగా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరుగాంచుటకు గల కారణం వారిలో ఉన్నటు వంటి పవిత్రత, ధార్మికత మరియు అల్లాహ్ తాలా వైపు నుండి వారిలో అంతర్లీనం చేయబడిన ఒక అసాధారణ ఆధ్యాత్మిక మరియు ఒక ప్రత్యేక ఆకర్షణ శక్తి. మరల హుజూర్ (అ) అంతగా పేరు గాంచుటకు గల మరొక కారణమేమనగా హుజూర్ (అ) ఇస్లాం కొరకు ఒక బలమైన యోధుడుగా, ఒక పటిష్టమైన సైన్య అధ్యక్షుడిగా వ్యవహరించడం. వారి ముందు పోటిగా నిలుచుటకు ఎవరు కూడ సహసించేవారు కాదు. కాని ముహమ్మద్ హుస్సేన్ దురదృష్ట మేమనగా వారు మాత్రం బరాహీనే అహ్మదియ్య ప్రాచుర్యం పొందుటకు మరియు సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరుగావించుటకు తమ అభిప్రాయ ప్రకటనయే కారణమని భావించసాగాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1890లో మసీహ్ మౌవూద్ గా ప్రకటన చేయగా ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ " నన్ను సంప్రదించకుండా వారు ఎలా మసీహ్ మౌవూద్ గా ప్రకటన చేశారు " అని వ్యతిరేకించడం ప్రారంభించారు. చాలా రోజుల చర్చలు మరియు వాగ్వివాధములు తరువాత వారు ఇలా వ్రాసారు:

"(ఇషాఅతు స్సనా) విధి మరియు ఋణమైన బాధ్యత ఏమిటనగా అది ఏ విధముగానైతే ఆ వ్యక్తిని (అనగా సయ్యదినా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాంను) గతంలో చేసిన వాగ్ధానాల కారణంగా ఆకాశంపైకి ఏ విధముగా చేర్చడం జరిగినదో, అదే విధముగా నేడు చేస్తున్న వాగ్ధానాల దృష్ట్యా మరల నేలపైకి తీసుకు రావలసియున్నది." (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 386).

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించడం కొరకు ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ తనను తాను మరియు ఇషాఅతుస్సనా సంచికను అంకితం చేశాడు. అందుకు హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం వారిని ఉద్దేశించి ఈ విధముగా వ్రాసారు:

"మీ లాంటి మిత్రులు నన్ను వ్యతిరేకిస్తున్నందుకు నాకు ఎలాంటి బాధ, కోపాలు ఏమియు లేవు. ........నిన్న నేను నా చేతిపై నా గురించి " నేను ఒంటరిగా ఉన్నాను, నాకు తోడుగా దేవుడు ఉన్నాడు" అనే పదాలను వ్రాయబడినట్లుగా నేను చూశాను. ఆపై వెంటనే ఇన్న మ ఇఅ రబ్బి సయహ్‌దీన్ అనే దైవవాణి నాపై అవతరించినది. కావున సర్వోన్నతుడైన దేవుడు తన వైపు నుండి నిదర్శనంను బహిర్గతం చేయును. నేను మీ కోసం దుఆ చేస్తాను. కాని నీ ద్వారా జరుగవలసిన కార్యక్రమములన్నియు నీ ద్వారానే పూర్తిగావడం కూడ తప్పనిసరియే"
(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 386).

ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ వ్యతిరేకత చాలా నీచముగా, అర్థరహితముగా ఉండేది. వారిలో స్వచ్ఛత అనే లక్షణమే కనిపించడం లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించుటలో ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ సంస్కారవంతమైన విధానాలన్నింటిని వదిలి వేశారు. అబద్దంపై అబద్దము ఆడడం మొదలుపెట్టాడు. వారు చేసిన అసత్య ఆరోపణలలో ఒక అరోపణ ఏమిటనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అరబి భాషలో గాని పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానంలో గాని ఎలాంటి పరిజ్ఞానం లేదని ఆరోపణ చేశాడు. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని ఖుర్ఆన్ మజీద్ తఫ్సీర్ (అనువాద విశ్లేషణ) వ్రాయు పోటికి ఆహ్వానించారు. కరామాతే సాధిఖీన్, నూరుల్ హఖ్ అనర్గళముగా, సులువైన అరబి భాషలో రచించారు. ఆపై ఇలాంటి పుస్తకాలను రచించమని సవాలును విసిరారు. అందుకోసం చాలా విలువైన నగదు బహుమానాలను కూడ ప్రకటించారు. గత అనేక సంచికలో మేము ఈ విషయాన్ని తెల్పుకుంటూ వస్తున్నాము. ఆ తరువాత సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనర్గాళముగా, సులువుగా మరల అరబి భాషలో "సిర్రుల్ ఖులఫా " ను రచించారు. అందుకోసం 27 రూపాయలను నగదు బహుమానంగా ప్రకటించారు. ఆ రచనలో తప్పులను చూపినచో ఒక్కొక్క తప్పుకు ఒక్కొక్క రూపాయిని బహుమానంగా ప్రకటించారు. చివరికి హుజూర్ (అ) ఆ బహుమాన్ని రెండు రూపాయలకు పెంచారు. అట్టి నగదు బహుమానపు చాలెంజ్‌ను గూర్చి సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచన భాగాన్ని మీ ముందు ప్రవేశపెడుతున్నాము. హుజూర్ (అ) ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీని ఉద్ధేశిస్తూ ఈ విధముగా వ్రాసారు:

మీ శ్రేయోభిలాషిగా నేను మరల ఆహ్వానిస్తున్నాను. గత రచనల పోటిని వీడి సిర్రుల్ ఖిలాఫా రచన పోటికి షేక్ గారిని ఆహ్వానిస్తున్నాను. వారి కొరకు 27 రోజుల వ్యవధి మరియు 27 రూపాయల నగదు బహుమానంను నిర్ణయించడం జరుగుతుంది.ఒకవేళ వారు కోరుకున్నచో ఆ నగదు బహుమానంను వారికే అప్పగించాలని నేను ఆకాంక్షిస్తున్నాను. ఒకవేళ నేను ఇవ్వలేనిచో అసత్యవంతుడను అవుతాను. మేము ముందుగానే ఆ నగదును బహుమానంగా అందచేస్తాము (17 వ పేజిలో చదువుము)

**ఒకవేళ విశ్వాసం కృతికా నక్షత్రమునకు చేరుకున్నను ఒక ఫారిస్ వ్యక్తి దానిని అక్కడి నుండి మరల తిరిగి తీసుకవచ్చును.**

**ప్రవక్తల మధ్య పరస్పర అనుబంధము సోదరులను పోలినట్లు ఉండును అనగా తండ్రి ఒకడే అయినను, తల్లులు మాత్రం వేరువేరు. ప్రజలలో నాకు మరియు మరియమ్మ కుమారుడైన ఏసు (అ)కు చాలా సమీప అనుబంధం గలదు. ఎందుకనగా మా ఇరువురి మధ్యలో మరే ప్రవక్త లేదు.**

## (పవిత్ర ఖుర్ఆన్ బోధనలు)

وَلَمَّا ضُرِبَ ابْنُ مَرْيَمَ مَثَلًا اِذَا قَوْمُكَ مِنْهُ يَصِدُّوْنَ○ وَقَالُوْٓا ءَاٰلِهَتُنَا خَيْرٌ اَمْ هُوَ ؕ مَا ضَرَبُوْهُ لَكَ اِلَّا جَدَلًا ؕ بَلْ هُمْ قَوْمٌ خَصِمُوْنَ○ اِنْ هُوَ اِلَّا عَبْدٌ اَنْعَمْنَا عَلَيْهِ وَجَعَلْنٰهُ مَثَلًا لِّبَنِيْٓ اِسْرَآءِيْلَ○ وَلَوْ نَشَآءُ لَجَعَلْنَا مِنْكُمْ مَّلٰٓئِكَةً فِي الْاَرْضِ يَخْلُفُوْنَ○ (سورة الزخرف: آیت 58-61)

**అనువాదం:** మరియమ్మ కుమారుని(1) కి ఉదాహరణగా ప్రవేశ పెట్టబడినప్పుడు నీ జాతి హఠాత్తుగా అల్లరి చేయుచుండును. వారిట్లందురు. మా ఆరాధ్య దైవములు(2) ఉత్తములా? లేకా అతడా (అనగాఏసు)?. వారు నీతో జగడమాడుటకు మాత్రమే అలా అందురు. అదియును గాక అది చాలా జగడమాడు జాతి. అతడు కేవలం ఒక దాసుడు మాత్రమే. అతనికి మేము బహుమానమును ఒసంగితిమి. అతనిని ఇస్రాయీల్ సంతతి కొరకు (అనుకరణమునకు) ఉదాహరణగా చేసితిమి. మేము కోరినచో(3) మీలో నుండే దేవదూతలను సృష్టించే వారము. వారు భూమిపై ప్రాతి నిధ్యము వహించేవారు. (అజ్జుఖ్రుఫ్: 58-61).

ఈ సూక్తులను విశ్లేషిస్తూ సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు ఈ విధముగా తెలిపారు:

(1) అనగా పవిత్ర ఖుర్ఆన్‌లో మరియమ్మ కుమారుడైన ఏసు మరల అవతరించు వార్తను చదివినప్పుడు, అతడు మా దేవుళ్ళ కంటే గొప్పవాడా?, మాదేవుళ్ళను నరకపు అగ్నికి ఆహుతినిచ్చి అతనిని ప్రపంచ సంస్కరణ కొరకు మరల అవతరింప జేయుదురా? అని వారు అల్లరి చేయుదురు. కాని వాస్తవానికి ఈ రెండు అంశాలలో భూమికి, ఆకాశానికి ఉన్నంత వ్యత్యాసం గలదు. మసీహ్ (అ) స్వయముగా తమను తాము సంస్కరణ కర్త అని, తన పోరాటం అన్యారాధులు, అన్యారాధుల నాయకులతో కాదని స్వీకరించారు.

(2) "మా దేవుళ్ళు" అనగా అల్లాహ్ తాలాకు సాటిగా గౌరవించబడే తమ మహాత్ములని అర్థం. వారి ముందు క్రియ రూపకముగా సాష్టాంగం చేయకున్నను గౌరవాన్నిస్తారు. నేడు కూడ కొందరు అవిశ్వాసులు అనగా అన్యారాధ భావాలు గలవారు "మహ్దీ అవతరించినప్పుడు గత ప్రవక్తలందరు మరల సజీవులవుతారు, వారిని అనుసరిస్తారు "అని ప్రచారం చేస్తుంటారు.

(3) అనగా మసీహ్ (అ) వద్దకు దేవదూతలు వస్తూ పోతూ ఉండేవారు, ఎందుకనగా వారు కూడ ఆధ్యాత్మిక పరంగా ఒక దేవదూతయే. ఒకవేళ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి కాలపు ప్రజలు లేదా హుజూర్ (స) తరువాత కాలపు ప్రజలు కూడ మసీహ్(అ)ను పోలినట్లుగా మారినచో వారి వద్దకు కూడ దేవదూతలు వస్తుపోతూ ఉంటాయి. ఇందులో ఆశ్చర్యపోవలసిన విషయమేమి లేదు. కాని నేటి ముసల్మానులు కేవలం మొండి వైఖరిని ప్రదర్శిస్తూ ఆ అవకాశాన్ని తిరస్కరిస్తున్నారు. (తఫ్సీరే సఘీర్ పుట 816).

وَالنَّجْمِ اِذَا هَوٰى○ مَا ضَلَّ صَاحِبُكُمْ وَمَا غَوٰى○ (سورة النجم آیت 2-3)

అనువాదం: కృతీకా (1) నక్షత్రము భావరూపంలో క్రిందికి వచ్చినప్పుడు , నీ అనుకరుడు దారి తప్పలేదు, భ్రష్టత్వం (2)ను ఎంచుకోలేదనే విషయానికి సాక్షిగా ప్రవేశపెట్టుచున్నాను.

ఈ సూక్తులను విశ్లేషిస్తూ సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు:

(1) ఈ సూక్తులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణి లౌ కానల్ ఈమాన్ ముఅల్లఖన్ బిస్సురయ్యా లనాలహు రజులున్ మిన్ ఫారిస అనగా ఒకవేళ విశ్వాసం కృతికా నక్షత్రమునకు చేరుకున్నను ఒక ఫారిస్ వ్యక్తి దానిని అక్కడి నుండి మరల తిరిగి తీసుకవచ్చును అనే పదాలను సూచిస్తున్నాయి.

(2) అనగా ఆ వ్యక్తి అవతరించినప్పుడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు సంపూర్ణమైనవనే వాస్తవం అందరికి తెలిసిపోతుంది. అతడు దారి తప్పలేదు, భ్రష్టత్వంను అనుసరించలేదు, మనోవాంచలకు అనుగుణముగా నడుచుకోవడం లేదు.

(తఫ్సీరే సఘీర్, పుట 877).

## (హదీస్ వెలుగులు)

హజ్రత్ నాఫిఅ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా తెల్పినారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి తమ ఒక స్వప్నాన్ని ఈ విధముగా వినిపించారు. ఒక రాత్రి నేను ఒక స్వప్నంను చూశాను. అందులో నేను పవిత్రమైన కాఅబ వద్ద నిలబడి యున్నాను. ఆ సమయంలో గోదుమ రంగు గల ఒక అందమైన వ్యక్తి అతని వెంట్రుకలు భుజాల వరకు వ్రేలాడుతున్నాయి, వెంట్రుకలు చక్కగా, నిగనిగా లదుచున్నాయి, వాటి నుండి నీళ్ళు కూడ రాలుచున్నాయి. ఆ వ్యక్తి తన రెండు చేతులను ఇద్దరు వ్యక్తుల భుజాలపై పెట్టి కాఅబ ప్రదక్షణలు చేస్తున్నాడు. ఇతడు ఎవరు? అని నేను అడుగగా, మరియమ్మ కుమారుడైన ఏసు అని ప్రజలు సమాధానమిచ్చారు. మరల నేను ఆ వ్యక్తి వెనకాల మరో వ్యక్తిని చూశాను. అతని వెంట్రుకలు రింగులు తిరిగి ఉన్నాయి,శరీరము మందముగా ఉన్నది, కుడి కన్ను గ్రుడ్డిగా ఉన్నది. ఇబ్నే ఖతన్‌ను పోలినట్లుగా ఉన్నాడు. ఆ వ్యక్తి ఒకే వ్యక్తి యొక్క రెండు భుజాలపై తమ చేతులను వేసి కాఅబ ప్రదక్షణలు చేస్తున్నాడు. ఇతడు ఎవరు? అని నేను అడుగగా, మసీహ్ దజ్జాల్ అని ప్రజలు సమాధానమిచ్చారు. (నోట్: స్వప్నంలో హుజూర్ (స)కు చూపించిన దృశ్యంలో కాఅబ ప్రదక్షణల అర్థమేమనగా, మసీహ్ కాఅబను కాపాడుతూ, కాఅబ వైభవాన్ని చాటుటకు ప్రయత్నిస్తున్నారు, కాని దజ్జాల్ మాత్రం కాఅబ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నది). (బుఖారి కితాబుల్ అన్బియా, హదీఖతుస్సాలిహీన్, మలిక్ సైఫుర్రహ్మాన్ గారు, హదీస్ 944).

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు:- ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు:- ప్రవక్తల మధ్య పరస్పర అనుబంధము సోదరులను పోలినట్లు ఉండును అనగా తండ్రి ఒకడే అయినను, తల్లులు మాత్రం వేరువేరు. ప్రజలలో నాకు మరియు మరియమ్మ కుమారుడైన ఏసు (అ)కు చాలా సమీప అనుబంధం గలదు. ఎందుకనగా మా ఇరువురి మధ్యలో మరే ప్రవక్త లేదు......... అతడు అవతరించి సిలువలను కూలగొట్టును (అనగా క్రైస్తవ సిద్ధాంత తప్పిదాలను నిరూపించును) పందులను హతమార్చును (అనగా దుష్టస్వభావికులను హతమార్చును. వారి ద్వారా క్రైస్తవ ఆధిపత్యం, దుష్ట స్వభావికులు అంతమొందును.) జిజియా రద్దు చేయును. (అనగా వారి కాలంలో మత యుద్ధాలు నిషేదించబడుతాయి) వారి కాలంలో అల్లాహ్ తాలా ఇస్లాం ధర్మమును మినహాయించి ఇతర ధర్మాలన్నింటిని (ఆధ్యాత్మిక మరియు వైభవ పరంగా) అంతమొందించును. అసత్య మసీహ్ దజ్జాల్‌ను నాశనం చేయును. వారి కాలం శాంతి సామరస్యలతో కూడిన కాలమగును. ఒంటె సింహాలతో, పులి ఆవులతో, నక్కలు మేకలతో కలసి గడ్డి మేయును. పిల్లలు మరియు వృద్ధులు కూడ పాము పిల్లలతో ఆటలు ఆడుకుందురు. అల్లాహ్ తాలా ఆదేశానుసారం అల్లాహ్ కోరినంత కాలం మసీహ్ ఈ ప్రపంచంలో జీవించును. ఆ తరువాత మృతి చెందుతారు, ముసల్మానులు వారి జనాజ నమాజ్‌ను సల్పుతారు, ఆపై వారిని సమాధి చేయుదురు. (అబూ దావూద్, కితాబుల్ ములాహిమ్, హదీఖతుస్సాలిహీన్, హదీస్ 945).

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: మరియమ్మ కుమారుడు అనగా మసీహ్‌ను పోలిన వారు అవతరించినప్పుడు మీ పరిస్థితి ఎంత క్లిష్టముగా ఉండునో, వారు మీలో నుండి అవతరించే, మీకు ఇమామత్ చేయించును. మరొక కథనములో ఈ విధముగా గలదు: మీలో నుండి అవతరించినందున మీ కొరకు ఇమామత్ బాధ్యతలను నెరవేర్చును. (బుఖారి కితాబుల్ అన్బియా, హదీఖతుస్సాలిహీన్, హదీస్ 947).

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: - కఠినముగా వ్యవహరించినచో ప్రపంచంలో క్షీణదశలు వచ్చును. ప్రజలు పిసినారులుగా మారుదురు. దుష్టులు ప్రళయ దిన దృశ్యాలను వీక్షించెదరు. అలాంటి సంక్లిష్ట కాలంలోనే అల్లాహ్ తాలా అవతారుడు బహిర్గతమవును. ఈసా (అ) కాకుండా మరెవరు కూడ మహ్దీ కాలేరు. (అనగా మసీహ్(అ)యే మహ్దీగా కొనసాగుతారు. ఎందుకనగా మహ్దీ వ్యక్తిగతముగా మరొకరు కారు.)

## ఖుర్ఆన్ షరీఫ్ యొక్క విశిష్టతతో పోటిపడిన అవిశ్వాసులు మరియు వాకుచాతుర్యులు, విశేష ప్రజ్ఞాశీలురు, కవిత్వానికే రారాజు లని వాగ్ధానాలు చేయు వారిందరు నోళ్ళు మూసుకొని కూర్చున్నారు.

**(హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములు:)**

ఖుర్ఆన్ షరీఫ్ యొక్క విశిష్టతతో పోటిపడిన అవిశ్వాసులు మరియు "వాకు " చాతుర్యులు, విశేష ప్రజ్ఞాశీలురు, కవిత్వానికే రారాజు లని వాగ్ధానాలు చేయు వారిందరు నోళ్ళు మూసుకొని కూర్చున్నారు. నేటికి మౌనంగా, సమాధాన రహితముగానే కూర్చున్నారు. ఈ మౌనమే వారి నిస్సహాయతకు సాక్ష్యముగా నిలుస్తుంది. ఎందుకనగా నిస్సహాయత అంటేనే ఎదుటి వ్యక్తి వాదనలను విని, అర్థం చేసుకొని వాటిని ఖండించు సామర్థ్యం లేకపోవడమే నిస్సహాయత అనబడును. (బరాహీనే అహ్మదియ్యా, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 152, అనుబంధము).

పవిత్ర ఖుర్ఆన్‌కు 3 విశిష్టతలు గలవు:- మొదటి విశిష్టత: ధార్మిక పరిజ్ఞానం లేని ప్రజలను అట్టి విజ్ఞానం వైపు ఆహ్వానిస్తుంది. రెండవ విశిష్టత: అనాధిగా కొనసాగుతు వస్తున్న విజ్ఞాన అంశాలను విశదీకరించి తెల్పుచున్నది. మూడవ విశిష్టత: ఏ ఏ అంశాలలో భిన్నఅభిప్రాయాలు, భేదాభిప్రాయాలు ఉన్నాయో వాటి వాస్తవికతను విపులీకరించి వాటి మధ్య ఉన్నటు వంటి సత్యా అసత్యాలను స్పష్టము గా తెల్పుచున్నది.

సయ్యదినా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్ఆన్‌పై ఆరోపణలు చేయువారిని మరియు వ్యతిరేకించువారిని ఉద్దేశిస్తూ ఈ విధముగా అన్నారు: ఒకవేళ మీరు ఒక గొప్ప సత్యనిదర్శనం కోసం ఎదురుచూస్తూ ఉన్నచో దానిని గూర్చి మీ అభిప్రాయములో " మేము మా పూర్తి అనుభవంతో, ఎలాంటి లోపం లేకుండా, కృషితో సృష్టించాము, కావున దాని సత్యతను ఖుర్ఆన్ షరీఫ్ చూపలేదని మీరు" భావించుచున్నచో నేను మీకు దేవుని ప్రమాణ పూర్వకముగా తెల్పునది ఏమనగా, మీరు మీ వ్యాపారాలన్నింటిని వీడి మీరు భావిస్తున్న సత్యాన్ని నా ముందు ప్రవేశ పెట్టినచో దానిని నేను ఖుర్ఆన్‌లో నుండి తీసి మీకు చూపించెదను. కాని మీరు ముసల్మానుల వలే స్థిరముగా కొనసాగవలెయును. ఒకవేళ నేడు కూడ మీరు దురాలోచనలతో, అనవసరపు సంభాషణలు చేయడం మానకుండా, వాగ్వివాధానికి నిబంధనల మేరకు రాకుండా ఉన్నచో లానతుల్లాహి అలల్ కాజిబీన్ అని కాకుండా మరేమి అనగలము.

నిస్సహాయ సోదరులకు సహాయం చేస్తూ, వారికి చేయుత నిచ్చుట ఆనవాయితి కావలెను. ఇది ఎంతటి విచారకర విషయం అనబడును. ఇద్దరు సోదరులు ఉన్నప్పుడు ఒకరి ఈత కొట్టడం వచ్చును, రెండవ వాడికి ఈత కొట్టడం రాదు, అలాంటప్పుడు మునిగిపోతున్న రెండవ వాడిని కాపాడడం మొదటి వాడి బాధ్యత కాదా? రెండవ వాడు మునిగిపోకుండా కాపాడడం మొదటి వాడి బాధ్యత. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా పేర్కొనెను. **తఅవను అలల్ బిర్రి వ త్తఖ్వా** (మా ఇయిదా: 3) బలహీన సోదరుల బాధ్యతలను నెరవేర్చుటలో పాలుపంచుకొనుము. ఆచరణ రహిత విశ్వాసులకు మరియు ఆర్థికముగా వెనుకబడిన వారికి చేయుత నివ్వుము. అనారోగ్యులకు వైద్యం చేయించుము. శక్తి వంతులు బలహీనులకు చేయుత నందించ నంత వరకు ఏ సమాజం కూడ పరిపూర్ణ సమాజం అనబడదు. అందుకు సరైన మార్గం వారి బలహీనతలను కప్పి పుచ్చడం. నూతన ముసల్మానుల బలహీనతలను చూసి హేళన చేయకుము అని అనుచర వర్గమునకు బోధించడం జరిగింది. ఎందుకనగా పూర్వంలో మీరు కూడ బలహీనులుగానే ఉండేవారు. అదే విధముగా అనుభవజ్ఞులు అనుభవం లేని వారికి సేవలందించ వలెను. ప్రేమతో, సున్నితత్వంతో వ్యవహరించవలెను. ఒకరు ఇతరులను నాశనం చేయాలని చూచు వారు, నలుగురు కూర్చున్నప్పుడు బలహీన సోదరుని బలహీనతల గూర్చి చర్చించుకొను వారు, వారి లోపాలను ఎత్తి చూపేవారు, పేదవారిని హేళన చేయువారు, తక్కువ చేసి చూసేవారు, ద్వేషించుకునే వారు అందరు కలసి ఒక సమాజం వారిగా ఉండలేరు. కావున ఇలా వ్యవహరించకూడదు.

వాస్తవమేమనగా నాతో నా మిత్రుల వ్యవహారము అవయవాలను పోలినట్లు ఉండును. ఈ విషయం నా రోజువారి కార్యక్రమముల వలన నిరూపించ బడుతుంది. ఉదా॥ ఒక చిన్నపాటి వ్రేళుకు నొప్పి పుట్టినప్పుడు శరీరమంతయు ఆందోళన కరముగా, అస్వస్థతగా ఉంటుంది. సరిగా ఇదే విధముగా నా మిత్రులందరు సౌకర్యవంతముగా, క్షేమముగా ఉండాలని అన్ని వేళల, అన్ని సమయాలలో ఆలోచిస్తూ, విచారిస్తూ ఉంటాను. ఈ సానుభూతి ఈ అవేధన ఏదేని బాధతో గాని, కల్పితముగా గాని చూపడం లేదు. కేవలం ఒక తల్లి, తనకు ఎంత మంది పిల్లలు ఉన్నను తన పిల్లలందరు సౌకర్యంగా, క్షేమముగా ఉండాలని కోరుకుంటుందో అదే విధముగా నేను కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఈ బాధను, ఆవేధనను నా మిత్రుల కొరకు నా హృదయంలో అనుభవిస్తున్నాను. వారి పట్ల గల ఈ సానుభూతి ఎంత ఆందోళన కరముగా ఉండుననగా, నా మిత్రులలో ఎవరైన ఒకరు తాను ఏదేని బాధలో చిక్కుకున్నానని లేదా అనారోగ్యమునకు గురి అయ్యానని నాకు ఉత్తరము వ్రాసినచో నా మనసంత ఆవేధన చెందుతూ, భయాన్ని కల్గిస్తుంది. అలా ఆవేధన తోడవుతుంది. క్రమేణా సభ్యుల సంఖ్య పెరిగిన కొలది, ఆవేధన కూడ పెరుగుతుపోతుంది. అప్పుడు ఏ సమయం కూడ నన్ను ఆవేధన, బాధ లేకుండా వదిలివేయదు. ఎందుకనగా ఇంత మంది సభ్యులలో ఎవరో ఒకరు, ఏదో ఒక రకమైన తీవ్ర ఇబ్బందికి గురి అయ్యి ఉంటారు. ఈ విషయం తెలిసినప్పుడు మనస్సు మనస్సులో ఉండకుండా, కలత చెందుతూ విచారణలోకి వెళ్ళిపోవును. ఎంత సమయం ఆవేధనలో గడుస్తుంది అనే విషయాన్ని నేను ఖచ్చితముగా చెప్పలేను. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ఉనికి కాకుండా మరే ఉనికి కూడ ఇలాంటి బాధ కరమైన , విచారణకరమైన అంశాల నుండి విముక్తి కల్గించలేదు. అందుకోసమే నేను ఎల్లప్పుడు దుఆలలో నిమగ్నమై ఉంటాను. దుఆలలో అన్నింటి కన్న ముందు నా మిత్రులను అన్ని రకాల బాధల నుండి, ఆపదల నుండి కాపాడమని దుఆ చేయుదును. ఎందుకనగా వారి సమస్యలే నన్ను బాధలలోకి, ఆవేధనలోకి నెట్టి వేస్తుంటాయి. ఏ వ్యక్తికైన, బాధ కల్గినప్పుడు, సమస్య వచ్చినప్పుడు సామూహిక దృకోణంతో అందరి కోసం దుఆ చేయడం జరుగుతుంది. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఆయా సమస్యల నుండి విముక్తి చేకూర్చును. అల్లాహ్ తాలాతో దుఆ చేయాలనే ఉత్సాహము, తొందర పాటు తనం అధికముగా ఉంటుంది. దుఆలు ఆమోదించబడుతాయని ఎంతో సమ్మకం ఏర్పడుతుంది.

ఒక హదీస్‌లో ఇలా ఒక ఉల్లేఖనం గలదు. ప్రళయ దినమున అల్లాహ్ తాలా తన కొందరు దాసులతో " మీరు చాలా గౌరవప్రదనీయులు, మీ పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకనగా నేను చాలా ఆకలితో ఉండగా నీవు నాకు భోజనం వడ్డించావు, నేను నగ్నంగా ఉండగా, నాకు నీవు దుస్తువులు ఇచ్చావు. నేను దప్పికతో ఉండగా, నాకు నీవు దాహం తీర్చావు . నేను అనారోగ్యముతో ఉండగా నన్ను పరామర్శించావు" అని హర్షం వ్యక్తం చేయగా, ఆ దాసుడు ఓ అల్లాహ్ ! నీవు చాలా పవిత్రుడవు. నీవు ఆయా పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు?, మేము నీకు ఎలా సపరిచర్యలు చేశాము అని విన్నవించుకోగా, అప్పుడు అల్లాహ్ తాలా ఇట్లనును: నా ఫలాన దాసుడు ఆయా స్థితులలో ఉండగా నీవు వారి పట్ల ఈ విధముగా వ్యవహరించావు. కావున ఆ వ్యవహారము నాతో వ్యవహరించినట్లు అవుతుంది. ఆ తరవాత మరొక సమాజం వచ్చును. వారితో అల్లాహ్‌తాలా ఈ విధముగా అనును. మీరు నాపట్ల దురుసుగా వ్యవహరించారు. నేను ఆకలితో ఉండగా, మీరు నాకు భోజనం వడ్డించలేదు. నేను దాహంగా ఉండగా, మీరు నీళ్ళు త్రాగించలేదు. నేను నగ్నంగా ఉండగా మీరు నాకు దుస్తువులు ఇవ్వలేదు. నేను అనారోగ్యముగా ఉండగా మీరు నన్ను పరామర్శించుటకు రాలేదు. అప్పుడు ఆ వర్గము వారు ఓ అల్లాహ్! నీవు ఇలాంటి విషయాలకు అతీతుడవు. నీవు అలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు? మేము ఎప్పుడు నీతో ఇలా దురుసుగా ప్రవర్తించాము. అందుకు అల్లాహ్ తాలా ఫలాన నా దాసుడు ఆయా స్థితులలో ఉండెను. కాని నీవు అతని పట్ల ఎలాంటి సానుభూతిని, సత్ప్రవర్తనను చూపలేదు. కావున నీవు నా పట్ల కూడ దురుసుగా వ్యవహరించిన వాడవైనావు.

## "మినారహ్ తుల్ మసీహ్ నిర్మాణం మరియు చారిత్రాత్మక ఘట్టము, చందా దారుల పేర్ల పట్టిక."

(**ముహమ్మద్ హమీద్ కౌసర్,** నాజిర్ దావతే ఇలాల్లహ్ మర్కజియా మరియు ఇంచార్జ్ అహ్మదియ్య చరిత్ర శాఖ, ఖాదియాన్.)

అవతరించబోవు మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి హజ్రత్ ముహ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఈ క్రింది పదాలతో కూడ భవిష్యవాణి చేశారు.

''اِذْ بَعَثَ اللهُ الْمَسِيْحَ ابْنَ مَرْيَمَ فَيَنْزِلُ عِنْدَ الْمَنَارَةِ الْبَيْضَاءِ شَرْقِيَّ دِمَشْقَ''

(సహి ముస్లిం, కితాబుల్ ఫితన్ వ షరాతి స్సఅతి, బాబ్ జికరు ద్దజ్జాల్)

అనగా: అల్లాహ్ తాలా మరియమ్మ కుమారుడైన ఏసును (పోలిన అవతారున్ని అనగా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను) అవతరింపజేయునప్పుడు, వారు దిమష్కస్‌కు తూర్పు దిక్కున ఉన్న ఒక తెల్లటి మినారహ్ వద్ద అవతరించెదరు.

ఈ విషయంలో చరిత్ర చెప్పిన నగ్న సత్యం ఏమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి చేసిన సమయంలో దిమష్కస్‌లోని గాని దాని చుట్టు ప్రక్కల ప్రాంతాలలో గాని ఎక్కడ కూడ ఎలాంటి తెల్లటి మినారులు లేకుండెను. నేడు ఉన్నటు వంటి మినారులు తరువాత కాలంలో నిర్మించబడినవే.

"మినారహ్" అనే పదం "నూర్" అనే పదం నుండి సేకరించ బడింది. "అల్ మనారతుల్ బయిజాఅ" (తెల్లటి మినారహ్) యొక్క భావమేమనగా, ముహమ్మదియ్య సమాజంలో అల్లాహ్ తాలా ఎవరినైతే మసీహ్‌కు ప్రతిరూపంగా అవతరింప జేయునో వారు ఇస్లాం ధర్మము సత్యతను బహిర్గతం చేయుటకు తేటతెల్లనైన మరియు తేజోవంతమైన ఆధారాలతో పంపబడుతారు. వారి తేజోవంతమైన ఆధారాల ముందు కలుషిత ధర్మాల అంధకార ఆధారాలు కనుమరుగైపోవును. కావున హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం (1835-1908) ను అవతరింపజేసి అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన నోటి ద్వారా వెలువడిన ప్రతి అక్షరాన్ని నిజము చేసి చూపినాడని ప్రతి సహృదయుడు సాక్ష్యమిచ్చును. అంతేగాకా హుజూర్ (అ) కలుషిత ధర్మాల అంధకార ఆధారములను ప్రకాశవంతమైన నిదర్శనాల ద్వారా రద్దు చేశారని హుజూర్ (అ) పుస్తకాలు, రచనలు, వ్యాసాలు, ఉపదేశాలు, లేఖలు, ప్రకటనలు సాక్ష్యానిస్తున్నాయి. హుజూర్ (స) భవిష్యవాణిని అలంకార ప్రాయముగా పూర్తి చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం "మినారహ్‌తుల్ మసీహ్" ని నిర్మించాలని ఒక ప్రణాళికను రూపొందించారు.

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిని పూర్తి చేయుటకు మినారహ్‌ను నిర్మించు ప్రణాళిక:**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖాదియాన్‌లో మినారహ్ నిర్మించాలని ఒక ప్రణాళికను రూపొందిస్తూ ఈ విధముగా తెలిపారు:

(1) ఈ భవిష్యవాణిని పూర్తి చేయడం కొరకు ఇస్లాంలో రెండు సార్లు ప్రయత్నించడం జరిగింది. మొదటి సారిగా హిజ్రి 741 కన్న ముందు దిమష్కస్ నుండి తూర్పు దిశలో తెల్లటి పాలరాతితో ఒక మినారహ్‌ను నిర్మించడం జరిగింది. దిమష్కస్‌కు తూర్పు వైపున జామిఅ అమ్వీకి చెందిన ఒక శాఖ ఉండేది. అక్కడ మినారహ్ నిర్మించడం కోసం కొన్ని లక్షల రూపాయలను అందుకోసం ఖర్చుచేయడం జరిగిందని కూడ చెప్పుకుంటారు. దానిని నిర్మించడంలోని ఉద్దేశం కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిని పూర్తి చేయడమే. కాని తరువాత కాలంలో క్రైస్తవులు ఆ మినారహ్‌ను కాల్చివేశారు. ఆ ఘటన తరువాత హిజ్రి 741వ సం॥లో మరల ఆ మినారహ్‌ను దిమిష్కస్‌కు తూర్పు దిశలో నిర్మించుటకు ప్రయత్నించడం జరిగింది. ఈ మినారహ్ నిర్మాణం కోసం కూడ సుమారు ఒక లక్ష రూపాయల వరకు ప్రోగు చేయడం జరిగింది. కాని దేవుని సృష్టి ధర్మం వలన జామిఅ అమ్వీ మొత్తం మంటలకు ఆహుతి అయినది. మొత్తానికి రెండవ సారి కూడ ఆ మినారహ్ కాలిపోయింది. అలా రెండు సార్లు ముసల్మానులు ఆ ప్రయత్నంలో విఫలం చెందారు."

(మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 3, పుట 315, జులై 1, 1900)

(2) ఈ ప్రయత్నపు ఉద్దేశము ఏమిటనగా, ఏ విధముగానైతే హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు ఒక అనుచరుడికి కిస్రా యుద్ధ సంపదలో నుండి బంగారపు కడియాలను తొడిగించినట్లుగానే ప్రయత్నించడం జరిగింది. తద్వారా ఒక భవిష్యవాణి పూర్తి గావించబడును"

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3, పుట 316)

**మినారహ్ నిర్మించడానికి గల మూడు ముఖ్య ఉద్దేశాలు:-**

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం గారు మినారహ్‌ను నిర్మించడానికి గల కారణాలను మూడు విధాలుగా తెల్పినారు:

(1) ముఅజ్జన్ ఆ మినారహ్‌పైకి ఎక్కి ప్రతి నమాజ్‌కు నమాజ్ సమయంలో అజాన్ ఇచ్చును. తద్వారా దేవుని పవిత్ర నామము ఎత్తైన ప్రదేశం నుండి రాత్రింభవళ్ళు ఐదు సార్లు ఇచ్చే అజాన్ నుండి ఐదు సార్లు ప్రచారం జరుగును. మరియు సంక్షిప్త పదాలలో మానవుడు ఆరాధించుటకు అర్హుడు మరియు శాశ్వతం, సదా ఉండునట్టి దైవం దేవుని మహోన్నతుడైన పరిశుద్ధ ప్రవక్త ముహ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శనం చేయువాడే అని, అతడు గాకుండా ఈ భూమ్యాకాశములలో మరెలాంటి దేవుడు లేడని ఐదు పూటలు మన వైపు నుండి పిలుపునివ్వబడుతుంది.

(రుహాని ఖజాయిన్ సంపుటి 16, ఖుత్బా ఇల్హామియా పుట 16)

(2) ఈ మినారహ్ నిర్మాణం యొక్క రెండవ ఉద్దేశం ఏమిటనగా: ఈ మినారహ్‌కు చెందిన ఒక గోడ ఎత్తైన భాగంలో ఒక లాంతరును ఏర్పాటు చేయడం జరుగుతుంది. దాని ఖరీదు సుమారు 100 రూపాయలు లేదా అంతకు మించి ఉండవచ్చును. ఈ వెలుగు మానవ కన్నులకు చాలా దూరం వరకు వెలుగును ప్రసాదించును. (రుహాని ఖజాయిన్ సంపుటి 16, అనుబంధం ఖుత్బా ఇల్హామియా పుట 16).

(3) మూడవ ఉద్దేశం ఏమిటనగా: ఈ మినారహ్ కు చెందిన ఒక గోడ యొక్క ఎత్తైన భాగంలో ఒక గంటను అమర్చడం జరుగుతుంది. దాని విలువ సుమారు నాలుగు వందలు లేదా ఐదు వందల రూపాయలు అవుతుంది. తద్వారా మానవుడు తన సమయాన్ని గుర్తుంచుకోగల్గుతాడు. అలా మానవునికి సమయ పాలన వైపు శ్రద్ధ కల్పించుతుంది. (రుహాని ఖజాయిన్ సంపుటి 16, అనుబంధం ఖుత్బా ఇల్హామియా పుట 16).

**మినారహ్ నిర్మాణం కొరకు ధన సేకరణ:**

1900వ సంవత్సరములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మినారతుల్ మసీహ్‌ని నిర్మించాలని ఒక ప్రణాళికను రూపొందించారు. ఆ సమయంలో జమాఅత్ సభ్యుల సంఖ్య చాలా తక్కువగా ఉండెను. మినారతుల్ మసీహ్ నిర్మాణం కొరకు అధిక చందాలు ఇచ్చు స్థోమత కూడ వారికి లేకుండెను. రాకుమారులు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ (ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు) గారు ఇలా తెల్పినారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ ముబారక్‌లో కూర్చొని ఉన్నారు. మినారహ్ నిర్మించాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. మీర్ హస్సామొద్దీన్ సియాల్కోట్ రజి గారు అందుకు గాను 10 వేల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అక్కడ ఉత్పన్నమవుతున్న ప్రశ్న ఏమిటనగా ఈ 10వేల రూపాయలు ఎక్కడి నుండి సేకరించాలి?. ఎందుకనగా ఆ కాలంలో జమాఅత్ సభ్యుల పరిస్థితి చాలా బలహీనముగా ఉన్నది. వారు ఉన్నటు వంటి స్థితిలో మినారహ్ తుల్ మసీహ్ నిర్మాణం కష్టతరముగా కనిపించసాగెను. హుజూర్ అలైహిస్సలాం పదే పదే ఇంతకన్న

తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తి అయ్యే మరేదైన ప్రణాళిక ఉన్నచో చూడండి అని ప్రశ్నించసాగారు. చివరికి హుజూర్ అలైహిస్సలాం 10 వేల రూపాయలను 100, 100 రూపాయలలో విభజించారు. ఆ తరువాత జులై 1వ తేది 1900వ సంవత్సరం నాటి ప్రకటనలో మినారహ్ ఖర్చులను సేకరించడం కోసం తమ 101 మంది అనుచరుల పేర్లను ప్రచురిస్తూ చివరికి ఒక్కొక్క రూపాయి చందా చెల్లించుటకు ప్రయత్నించగలరని ప్రోత్సహించారు. ఈ కార్యదీక్షలో ముందుకు వచ్చిన వారి పేర్లను మినారహ్‌పై లిఖించబడును అని నిర్ణయించారు. ఈ ప్రకటన వెలువడగానే హుజూర్ (అ) గారి నలుగురు అనుచరులు మున్షి అబ్దుల్ అజీజ్ ఉజ్లివి గారు, మియాఁ షాది ఖాన్ లక్డి ఫరోష్ సియాల్కొట్ గారు, మౌల్వీ ముహమ్మద్ అలీ ఎం. ఏ గారు, షేక్ నియాజ్ అహ్మద్ తాజీర్ వజీరాబాద్ గారు హుజూర్ (అ) నిబంధనల మేరకు చందాను చెల్లించారు. వారిలో ముందుగా ఇద్దరు అనుచరులు ప్రస్తావన తదుపరి ప్రకటన ప్రారంభములోనే ఎంతో ప్రశంసిస్తూ చేశారు. వారి త్యాగస్ఫూర్తిని చూసి జమాఅత్ సభ్యులు ఈర్ష్య పడుదరని కూడ తెలిపారు. హ్జ్రత్ ఉమ్ముల్ మోమినీన్ (రజియల్లాహ్ అన్‌హా) గారు మినారహ్ నిర్మాణం కొరకు ఒక 1000 రూపాయలు చందాను చెల్లించుటకు వాగ్ధానం వ్రాయించారు. ఆపై డిల్లి లో ఉన్నటు వంటి తమ ఒక భవనాన్ని విక్రయించి ఆ వాగ్ధానాన్ని చెల్లించారు. దివి: 13, జిల్ హజ్జా 1320 హిజ్రి సం॥నాడు అనగా మార్చి 13, 1903వ తేది శుక్రవారం రోజున మినారహ్ తుల్ మసీహ్‌కి శంఖుస్థాపన చేశారు. ఆ రోజు జుమా నమాజ్ తరువాత హకీం ఫజ్‌లే ఇలాహి లాహౌర్ గారు, మిర్జా ఖుదాభక్ష్ గారు, షేక్ మౌలా భక్ష్ గారు, ఖాజి జియాఉద్దీన్ గారు మొ॥ వారు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో మినారహ్ తుల్ మసీహ్ శంఖుస్థాపన క్రమంలో మొదటి ఇటుక హుజూర్ (అ) పెట్టినచో బాగుంటుందని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (అ) ఈ రోజు మినారహ్‌తుల్ మసీహ్‌కు శంఖుస్థాపన చేయాలనే విషయం నాకు తెలియనే తెలియదు. కావున మీరు ఒక ఇటుకను తీసుక రండి నేను దానిపై దుఆ చేస్తాను, ఆ తరువాత నేను చెప్పిన చోట దానిని పెట్టి రండి అని సూచించారు. కావున హకీం ఫజలే ఇలాహి గారు ఒక ఇటుకను తీసుకరాగా, హుజూర్ (అ) ఆ ఇటుకను తమ తొడపై పెట్టుకొని చాలా సేపు దుఆ చేశారు. దుఆ తరువాత ఆ ఇటుకపై ఊదినారు. ఆపై ఈ ఇటుకను తీసుకొని వెళ్ళి ఇప్పుడు ఉన్నటు వంటి మినారతుల్ మసీహ్ కి పశ్చిమ భాగంలో పునాది రాయిగా పెట్టమని ఆదేశించారు. కావున ఆ క్రమంలో హకీం గారు మరియు ఇతర అనుచరులు కలసి ఆ ఇటుకను తీసుకొని మస్జిద్ అఖ్సా వైపు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో మౌల్వీ అబ్దుల్ కరీం రజి గారు నమాజ్ చదివించి తిరిగి వస్తూ కనిపించారు. మౌల్వీ గారు జుమా నమాజ్ తరువాత కూడ చాలా సమయం వరకు మస్జిద్అఖ్సాలోనే కూర్చొని ఉండేవారు. విజ్ఞానం, వివేకంలతో కూడిన సమావేశం ఏర్పడేది. ఆ సమావేశంలో బయటి నుండి వచ్చిన ప్రజలు మౌల్వీ గారి చుట్టు కూర్చునేవారు. అలా వారితో ప్రయోజనం పొందేవారు. కావున ఆ రోజు కూడ వారు తమ అలవాటు ప్రకారం ఆలస్యముగా వస్తున్నారు. మార్గం మధ్యలో వారికి ఈ విషయం తెలియగానే వారికి దు:ఖం వచ్చింది. ఆ ఇటుకను తీసుకొని తమ చాతికి అంటిపెట్టుకొని చాలా సమయం వరకు దుఆ చేశారు. ఆపై ఇలా అన్నారు: ఈ పని దేవదూతలు సాక్షిగా చేయాలనే ఆకాంక్ష (కోరిక) నాకు ఉన్నది. చివరికి ఆ ఇటుకను ఫజల్ దీన్ అహ్మదీ మేస్త్రి పునాది పశ్చిమ దిశలో పెట్టినారు. హ్జ్రత్ మీర్ నాసిర్ నవాబ్ రజి గారు ఆ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా వ్యవహరించ బడ్డారు.

మినారహ్ తుల్ మసీహ్ పునాది చాలా లోతుగా విశాలంగా కాంక్రిట్ ద్వారా పటిష్టముగా నిర్మిస్తూ పైకి వరకు తీసుకరావడం జరిగింది.

**మినారహ్ నిర్మాణాన్ని నిలిపి వేయుటకు అహ్మదియ్య వ్యతిరేకులు ప్రభుత్వ అధికారులకు అప్పీలు చేశారు:**

ప్రారంభం నుండే ఖాదియాన్‌లో ఉన్నటు వంటి ఆర్య సమాజికులు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లాంకు సేవ చేస్తున్నందుకు హుజూర్ (అ)ను వ్యతిరేకించేవారు. కొన్ని సందర్భాలలో పండిత్ ఖడక్ సింగ్‌ను అమృతసర్ నుండి ఖాదియాన్‌కు పిలిపించేవారు. ఆపై హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వాగ్వివాధమునకు పిలిచేవారు. ఆ తరువాత ఇస్లాం మరియు హ్జ్రత్ మసీహ్ మౌఔవూద్ అలైహిస్సలాం ను దూషించుటకు షుబ్ చింతక్ అనే పత్రికను కూడ ప్రారంభించారు.

మినారహ్ తుల్ మసీహ్ శంఖుస్థాపన చేయగానే ఈ బృందమే తీవ్రముగా వ్యతిరేకించసాగింది. ఆ నిర్మాణంను అడ్డుకోవడానికి ప్రభుత్వ ఉన్నత అధికారుల వరకు ఫిర్యాదును కూడ చేశారు. జిల్లా అధికారులు ఈ విషయంను పరిశీలించుటకు మే 8, 1903వ తేదిన బటాల తహసిల్దార్‌ను ఖాదియాన్‌కు పంపించారు. ఆ అధికారి ఖాదియాన్ చేరుకునే సమయంలో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి స్సలాం కాలి నడక కోసం బయటకి వెళ్ళారు. సుమారు అర గంట తరువాత హుజూర్ అలైహిస్సలాం తిరిగి వచ్చారు. ఆ తరువాత ఈ క్రింది ప్రశ్నలు సమాధానల పరంపర కొనసాగింది.

తహసిల్దార్: ఈ మినారహ్‌ను ఎందుకు నిర్మిస్తున్నారు?.

హుజూర్ (అ) : (1) ఈ మినారహ్ నిర్మించుటలో గల ప్రయోజనం ఏమిటనగా దీనిపైకి ఎక్కి దేవుని పేరును ఉచ్చరించడం జరుగుతుంది. ఎక్కడైతే దేవుని నామమును ఉచ్చరించబడునో అక్కడి ప్రాంతాలు పవిత్రమగును.

(2) ఈ మినారహ్ పై ఒక లాంతార్‌ను ఏర్పాటు చేయబడును. తద్వారా దూర దూర ప్రాంతాల వరకు వెలుగులు చేరుకొనును.

(3) ఈ మినారహ్ పై ఒక గంటను ఏర్పాటు చేయబడును.

(4) ఒకవేళ ఈ మినారహ్ వలన పొరుగు వారికి చాటు ఉండదని భావించినచో అది తప్పుడు భావన అవుతుంది. మా ఇంటి ముందే డిప్టి శంకర్ దాస్ గారి ఎత్తైన భవనం ఉన్నది. దాని పైకి ఎవరైన ఎక్కి చూసినచో మా ఇంట్లో వారందరు స్పష్టముగా కనిపిస్తారు. అందుకని ఆ భవనాన్ని కూల్చివేయమని మేము ఏమైన ఫిర్యాదు చేశామా?. మేము చాటుగా ఏర్పాటు చేసుకోవాలి అని సమాధానాలు ఇచ్చారు.

హ్జ్రత్ హాఫిజ్ రోషన్ అలీ రజియల్లాహు అన్‌హు గారు ఈ విధముగా తెలిపారు: మినారహ్‌తుల్‌మసీహ్ నిర్మాణం ప్రారంభించగానే ఖాదియాన్‌కు చెందిన ప్రజలు ప్రభుత్వ అధికారులకు ఆ మినారహ్ నిర్మించినచో మా గృహాల చాటుతనం కనుమరుగు అవుతుంది. కావున దానిని నిల్పివేయాలని ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఫిర్యాధులు చేశారు. కావున ఆ క్రమంలో ప్రభుత్వం తరుపున ఒక డిప్టి అధికారి ఖాదియాన్‌కు వచ్చాడు. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని మస్జిద్ ముబారక్‌కు ప్రక్కన ఉన్నటు వంటి గది (బైతుల్ ఫికర్)లో కలిసారు. ఆ సమయంలో ఫిర్యాదు చేసిన ఖాదియాన్ సభ్యులుకూడ వారితో ఉన్నారు. హుజూర్ (అ)తో డిప్టి గారు సంభాషించారు. ఆ సంభాషణల పరంలో హుజూర్ (అ) డిప్టి గారిని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు:- ఇక్కడ బుడామిల్ కూర్చొని ఉన్నాడు. మీరు వీరినే అడిగి తెలుసుకోండి. బాల్యం నుండి నేటి వరకు వీరికి ఏదైన ప్రయోజనంను చేకూర్చు సమయం వచ్చినచో నేను వారికి ప్రయోజనం చేకూర్చుడంలో ఎప్పుడైన ఆలస్యం చేశానా?. మరల వారినే అడగండి. నాకు నష్టాన్ని కల్గించు సమయం వచ్చినప్పుడు వారు నాకు నష్టం చేయకుండా ఎప్పుడైనా ఉన్నారా?. హాఫిజ్ గారు మరల ఇలా

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

తెలిపారు: ఆ సమయంలో బుడామిల్ సిగ్గుతో తల దించుకొని కూర్చున్నాడు. అతని ముఖము తెల్లబడి పోయింది. అతడు ఒక్క పదాన్ని కూడ మాట్లాడలేదు. " (సీరతుల్ మహ్ది, సంపుటి 1, పుట 138, రివాయత్ సంఖ్య 148).

చివరికి ఈ వ్యాజ్యము గుర్దాస్‌పూర్‌కు చెందిన బహాదుర్ డిప్టి కమీష్నర్ వద్దకు చేరింది. అక్కడ వెలువడిన తీర్పు ఈ విధముగా ఉన్నది.

అధికార సమావేశ ప్రతులు :సి, ఎం, డాలిస్ గారు, బహాదుర్ డిప్టి కమీష్నర్ బహాదుర్, జిల్లా గుర్దాస్ పూర్.

తీర్పు: మే 13, 1903, వాజ్య సంఖ్య 4-17.

మినారతుల్ మసీహ్ ఖాదియాన్ నిర్మాణం మరియు అందుకు వ్యతిరేకం కొందరు ఖాదియాన్ వాస్తవ్యులు. ప్రస్తుతం వారి శాంతికి భంగం కల్గునట్టి ఏ ఆధారము నిరూపితం కానందున ఈ వాజ్యమును కొట్టివేయడం జరుగుతుంది.

(అల్ హకమ్, 10, జూన్ 1903, పుట 4-10)

ఈ తీర్పు వెలువడడంతో అహ్మదియ్య వ్యతిరేకుల పన్నాగం నీరు కారిపోయింది. అల్ హందులిల్లాహ్ అలా జాలిక్.

**ఆర్థిక సమస్యల వలన మినారతుల్ మసీహ్ నిర్మాణంలో ఆలస్యం:-**

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవాదేశం మేరకు మినారతుల్ మసీహ్‌ని నిర్మించు కార్యక్రమమును చేపట్టినారు. కాని కొన్ని సమస్యల వలన ఆ నిర్మాణంను నిలిపివేయవలసి వచ్చింది.

హ(జత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారి ఉల్లేఖనం ప్రకారం మినారతుల్ మసీహ్ నిర్మాణం (ఆర్థిక సమస్యలు) నిలిపి వేసినప్పుడు ఒక వ్యక్తి హుజూర్ ఈ మినారహ్ నిర్మాణం ఎప్పుడు పూర్తి చేయబడుతుందని ప్రశ్నించారు. అందుకు హుజూర్ అ ఒకవేళ అన్ని పనులు మేమే పూర్తి చేసినచో తరువాత వచ్చే వారికి పుణ్య ఫలము పొందు మార్గాలు ఏమి ఉంటాయి? అని సమాధానం ఇచ్చారు. కావున హుజూర్ అలైహిస్సలాం జీవితంలో మినారహ్‌తుల్ మసీహ్ నిర్మాణం మస్జిద్ పై భాగానికి 6 ఫీట్ల ఎత్తు వరకు వచ్చి ఆగిపోయింది.

**మినారహ్‌తుల్ మసీహ్ నిర్మాణం పూర్తి:**

అల్లాహ్ తాలా హ(జత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజిను మార్చి 14, 1914న ఖలీఫాగా నియమించాడు. ఈ బాధ్యతను చేపట్టిన కొన్ని నెలల తరువాత 27నవంబర్, 1914న మినారహ్‌తుల్ మసీహ్ నిర్మాణ కార్యక్రమమును తమ శుభప్రదమైన హస్తాలతో మరల ఇటుకను ప్రతిష్టిస్తూ రెండవ సారి ప్రారంభించారు. ఈ సారి నిర్మాణ బాధ్యతలను , పర్యవేక్షణ బాధ్యతలను ఖాజి అబ్దుర్రహీమ్ భట్టి గారికి అప్పగించడం జరిగింది. ఇందుకోసం అజ్మీర్ నుండి చాలా శ్రేష్టమైన తెల్లటి పాలరాతిని తెప్పించడం జరిగింది. చివరికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తతత్వ నిదర్శనం యొక్క గొప్ప సంకేతం డిసంబర్ 1915 వరకు పూర్తి చేసుకున్నది. ఈ అందమైన, అకర్షమైన, చూడచక్కని మినారహ్ (నిర్మాణ పరంగా చాలా గొప్ప శైలిని కల్గి యున్నది) 105 ఫీట్ల ఎత్తు గలదు. అది 3 అంతస్థులలో, ఒక గోపరంను కల్గి 92 మెట్లను కల్గి యున్నది.

**అల్లాహ్ తఅలా వైపు నుండి మినారహ్‌తుల్ మసీహ్ సంరక్షణ మరియు పరిశుభ్రత:**

గత 100 సంవత్సరాలుగా ఎన్నో భూకంపాలు, తూఫాన్‌లు వంటి ఆపదలు వచ్చాయి. కాని అల్లాహ్ తాలా వాటి నుండి మినారతుల్ మసీహ్‌ని కాపాడినాడు. దివి 8 అక్టోబర్ 2005న సుమార్ 9 గంటల 15 నిమిషాలకు భయంకరమైన భూకంపం వచ్చినది. ఆ సమయంలో ఈ భవధీయుడు మినారతుల్ మసీహ్‌కి తూర్పు దిశలో ఉన్నటు వంటి సదర్ అంజుమన్ అహ్మదియ్య పురాతన కార్యాలయపు ప్రాంగణంలో దక్షణ దిశలో పూర్తిగా మినారతుల్ మసీహ్ క్రింద నిలబడి యున్నాడు. మినారతుల్ మసీహ్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అన్ని భవనాలు ఊగిపోసాగాయి, కాని మినారతుల్ మసీహ్ ఊగుతూ కనిపించలేదు. ఆ భూకంపం ఈ దేవుని నిదర్శనానికి నష్టం కల్గించ కుండా ఉండుటకు దేవుని హస్తములు దానిని పట్టుకొని ఉన్నట్లు అనిపించసాగింది.

ఖాదియాన్‌లో ఉన్నటు వంటి సహృదయ హిందు, సిక్కు సోదరులు కూడ మినారహ్‌తుల్ మసీహ్ శుభముల వలనే వారు కూడ అన్ని రకాల ఆపదల నుండి కాపాడబడుచున్నట్లుగా నిస్సంకోచంగా వ్యక్త పరుస్తూంటారు. అలా వ్యక్తపర్చువారిలో హకీం సూరన్ సింగ్, గ్యాని లాబ్ సింగ్‌లు చాలా ప్రత్యేకం. ప్రస్తుతం వారు మృతి చెందారు.

**కృతజ్ఞత భావం:-**

హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లిఖిత పూర్వకముగా ఇలా పేర్కొన్నారు:- "సుమారు తక్కువలో తక్కువగా 100 రూపాయాలను మినారహ్ చందాగా చెల్లించన వారందరి పేర్లను లిఖించబడును, ఈ పేర్లు వారి కాలం వరకు మినారహ్‌పై శిలాఫలకంగా పొందుపర్చ బడును. రాబోవు తరాల వారికి దుఆ చేయు అవకాశం లభించును. " (మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3, పుట 319, జులై 1, 1900).

హ(జత్ హసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రకటన ప్రకారం 306 (మూడు వందల ఆరు ) పేర్లను మినారతుల్ మసీహ్‌పై లిఖించడం జరిగింది. చాలా కాలంగా ఉన్నందున లిఖించబడిన పేర్లలో సిరా ఎండిపోయింది. ఈ విషయాన్ని హ(జత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ నసరహుల్లాహు నసరన్ అజీజకు తెల్పినప్పుడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా లిఖించబడిన పేర్లలో సిరా నింపుటకు అనుమతితో పాటు మార్గదర్శకాలను కూడ ఇచ్చారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఆదేశాల మేరకు గౌ॥ ఫాతిహ్ అహ్మద్ ఖాన్ డహేరి వకీల్ తామీల్ వ తన్‌ఫీద్ (భారత్, నేపాల్, భూటాన్) జనవరి 2020లో సిరా నింపు కార్యక్రమమును తమ పర్యవేక్షణలో నిజామత్ తఅమీరాత్ ఖాదియాన్ ద్వారా పూర్తి చేయించారు. జజాకుముల్లాహ్ అహసనుల్ జజా. ఇప్పుడు ఈ పేర్లను దూరంలో ఉండి కూడ చదవవచ్చును. పఠించేవారు చందా దారుల కొరకు దుఆలు కూడ చేస్తుంటారు. అల్ హందు లిల్లాహ్.

ఆ కాలంలో ఖాదియాన్‌లోని మినారతుల్ మసీహ్‌పై లిఖించబడిన అదృష్టవంతులైన చందాదారుల పేర్లు ఈ క్రింద పేర్కొనడం జరుగుతుంది.

(1) హ(జత్ మిర్జా గులాం అహ్మద్
మసీహ్ మౌవూద్ వ మహ్ది మసూవూద్ అలైహిస్సలాతు వస్సలాం.

(2)హ(జత్ మౌల్వీ నూరొద్దీన్
ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు.

(3) హ(జత్ మిర్జా బషీరొద్దీన్ మహ్‌మూద్ అహ్మద్. ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్

| హ(జత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా ,**
**జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**



(4) హజ్రత్ నుస్రత్ జహాఁ భేగం ఉమ్ముల్ మోమినీన్
(5)హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ
(6)హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రయీస్ మాలేర్ కోట్లా.
(7)డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సివిల్ సర్జన్ ఖాదియాన్.
(8) హాఫిజ్ రోషన్ అలీ రజియల్లాహు అన్హు ఖాదియాన్.
(9) మౌల్వీ జుల్ఫిఖార్ అలీ ఖాన్ గోహర్ రాంపూర్, ముహాజిర్ ఖాదియాన్.
(10) ముహమ్మద్ హయాత్ ఖాన్ పెన్షనర్ హాపిజాబాద్.
(11) మౌల్వీ గులాం అక్బర్ ఖాన్ నవాబ్ అక్బర్ యార్ జంగ్ హైదరాబాద్ దక్కన్.
(12) బాబు ముహమ్మద్ అఫ్జల్.
సుప్రింటెండెంట్ రెజిమెంట్ కార్యాలయము వజీరిస్తాన్.
(13)ఖాన్ బహాదుర్ ముహమ్మద్ అలీ ఖాన్.
నెగేషన్ పొలిటికల్ ఆఫిసర్ కోహాట్.
(14) ఖాన్ సాహెబ్ చౌద్రీ నేమతుల్లాహ్ ఖాన్
సబ్ జజ్ భేగం పూర్.
(15) రషీదా భేగం
అహలియా చౌద్రి జఫరుల్లాహ్ బారిస్టర్ లాహోర్.
(16) అఖ్వంద్ ముహమ్మద్ అఫజల్ ఖాన్.
అఫ్గాన్ ఘుల్జాయి డేరా ఘాజి ఖాన్.
(17) దౌలత్ ఖాతూన్.
అహలియ అఖ్వంద్ ముహమ్మద్ అఫజల్ ఖాన్.
(18) అల్తాఫ్ ముహమ్మద్ ఖాన్
పిసర్ అఖ్వంద్ ముహమ్మద్ అఫజల్ ఖాన్.
(19) ఖురైష్ ముఖ్తార్ అహ్మద్.
ఫిండెంటెండ్ మూయోనిస్పల్ ఏజ్‌కేషన్ దిల్లి.
(20) మరియం సిద్దీఖా
అహ్లియా బాబూ ముహమ్మద్ షఫీఉ నౌషహ్ర జిల్లా సియాల్కోట్.
(21)ఖాజి సయ్యద్ అమీర్ హుస్సేన్ ఖాదియాన్?
(22) మౌల్వీ ముహమ్మద్ సయీద్ హైదరాబాద్ దక్కన్.
(23) మున్షి షాదిఖాన్ ఖాదియాన్.
(24) మౌల్వీ ముహమ్మద్ అలీ ఎం.ఏ ఎల్ ఎల్ బి.
(25) షేక్ నియాజ్ అహ్మద్ తాజీర్ వజీరాబాద్.
(26) మున్షి అబ్దుల్ అజీజ్ పట్వారి ఖాదియాన్.
(27) హాజి సేఠ్ అబ్దుర్రహ్మాన్ సౌదాగర్ మద్రాసి
ముసల్మానుల నుండి ప్రత్యేకించి ధార్మిక పండితుల నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తీవ్రంగా వ్యతిరేకించు కార్యక్రమము చేపట్టినప్పుడు దైవ సహాయ సహకారముల కొరకు హుజూర్ (అ) అల్లాహ్ తాలా ఆస్థానంలో ఎంతో విధేయతతో చాలా దుఆలు చేశారు. (నూరుల్ హఖ్, భాగం 1, రుహానీ ఖజాయిన్ సంపుటి 8, పుట 184) అలా దుఆ చేసి కష్టముగా ఒక మాసం గడవక ముందే అల్లాహ్ తాలా హుజూర్ (అ) గారి ఆవేధ భరిత దుఆలను ఆలకించాడు. ఆపై అల్లాహ్ తాలా హుజూర్ (అ) సత్య నిదర్శనం కొరకు సూర్య, చంద్రులను రెండు ఆకాశ సంకేతాలుగా నిలిపినాడు. ఈ క్రమంలోనే పూర్తిగా 14వ శతాబ్ధపు కాలంలో గ్రహణం కొరకు నిర్ణయిత తేదీలు (13,14,15)లలో మొదటి రాత్రి అనగా రమజాన్ మాసపు 13వ రాత్రి 1311వ హిజ్రి సం॥ ఆంగ్ల క్యాలెండర్ ప్రకారం మార్చి 21, 1894న చంద్ర గ్రహణం మరియు సూర్యగ్రహణం కొరకు దాని నిర్ణయిత తేదీలు అనగా (27,28,29)లలో మధ్య రోజు అనగా రమజాన్ మాసపు 28వ రోజున అనగా ఏప్రిల్ 6, 1894న తేదిన గ్రహణాలు పట్టాయి. మరల తదుపరి సంవత్సరం అనగా 1895లో కూడ ఈ అద్భుతమైన సంకేతాలు అమెరికాలో ప్రదర్శించబడ్డాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా వైభవముగా ఈ సంకేతాలను తమ సత్య నిదర్శనం కొరకని తెల్పుచూ ఈ విధముగా పేర్కొన్నారు: “ ఈ 1300 సంవత్సరాల కాలంలో అనేకులు మహ్దీగా వాగ్దానాలు చేశారు, కాని ఎవరి కోసం కూడ ఇలాంటి వైభవోపేతమైన ఆకాశ సంకేతాలు బహిర్గతం కాలేదు. ..... నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకున్న ఆ దేవుని ప్రమాణ పూర్తిగా తెల్పునదేమనగా, అతడే నా సత్య నిదర్శనం కొరకు ఆకాశం నుండి ఈ సంకేతాలను బహిర్గతం చేశాడు. ... నేను ఖాన కాబాలో నిలబడి ప్రమాణం కూడ చేయగలను. ఈ సంకేతము ద్వారా శతాబ్ధము కూడ నిర్ణయించబడింది. ఎందుకనగా ఈ సంకేతాలు 14వ శతాబ్ధములో ఒక వ్యక్తి సత్య నిదర్శనం కొరకు బహిర్గతం చేసినప్పుడు దాని అర్థం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహ్దీ అవతరణ కొరకు 14వ శతాబ్ధమునే నిర్ణయించారని తెలుస్తుంది. (తోహ్ఫ గొల్డవియా, రుహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 142).

హుజూర్ (అ) తమ పద్యములో ఈ విధముగా తెల్పుచున్నారు:

اِسْمَعُوْا صَوْتَ السَّمَآءِ جَآءَ الْمَسِيْح جَآءَ الْمَسِيْح

نیز بِشنو از زمیں آمد امام کامگار

**ఖాదియాన్‌లో సూర్య గ్రహణపు దృశ్యం:-**

సూర్య చంద్ర గ్రహణాలు బహిర్గతమైనప్పుడు ప్రత్యేకించి మక్కా వాసులు ఇస్లాం అభివృద్ధి చెందు సమయం వచ్చింది, ఇమాం మహ్దీ జన్మించారు అని ఆనందంతో ఎగిరి గంతులు వేశారు. వారే గాకుండా ఇతర ముస్లిం దేశాలన్ని కూడ ఎన్నో సంబరాలు చేసుకున్నాయి. చంద్రునికి గ్రహణం పట్టిన తరువాత సూర్య గ్రహణం దర్శనం కోసం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలసి సూర్య గ్రహణపు నమాజ్‌ను సల్పు సంకల్పంతో ఎందరో అనుచరులు ఖాదియాన్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో మిర్జా అయ్యూబ్ భేగ్ గారు ఈ విధముగా తెల్పుచున్నారు.

“ రమజాన్ మాసంలో సూర్య చంద్రులకు గ్రహణం పట్టుననే భవిష్యవాణిని దారే ఖుత్ని వంటి హదీస్ గ్రంథాలలో మహ్దీ సంకేతముగా పేర్కొన్నారు. మార్చి 1894 నాడు ముందుగా రమజాన్ మాసంలో చంద్రునికి గ్రహణం పట్టినది. ఆ రమజాన్ మాసంలోనే సూర్యునికి గ్రహణం పట్టుతుందని తెలిసినప్పుడు మా ఇరువురు సోదరులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలసి గ్రహణ సంకేతాలను చూడాలని, మరియు గ్రహణ నమాజ్‌లను సలుపాలనే లక్ష్యంతో శనివారం సాయంత్రం లాహోర్ నుండి బయలు దేరి, సుమారు రాత్రి 11 గంటలకు బటాలా చేరుకున్నారు. మరుసటి రోజు అనగా (ఏప్రిల్ 6, 1894) న ఉదయం వేళ సూర్యగ్రహణం కనిపించనున్నది. గాలివాన మొదలైనది. ఉరుములు ఉరుముతున్నాయి, మెరుపులు మెరుస్తున్నాయి. ఎదురు గాలులు వీస్తున్నందున మట్టి కన్నులలో పడుతుండెను. అడుగులు సరిగా పడలేక పోతున్నాయి. మార్గం అంత కేవలం మెరుపుల కాంతికి కనిపించసాగింది. వారికి తోడుగా వారి ప్రాంతానికి చెందిన మౌల్వీ అబ్దుల్ అలీ గారు కూడ ఉన్నారు. ఏది ఏమైనప్పటికి రాత్రికి రాత్రి ఖాదియాన్ చేరుకోవాలనే సంకల్పంను అందరు ఏర్పర్చుకున్నారు. అందుకే ముగ్గురు మార్గ మధ్యలోనే నిలబడి ఎంతో దీనముగా ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! భూమ్యాకాశముల అధిపతి అయినా ఓ దేవుడా! మేము నీ నిస్సహాయ దాసులము. నీ మసీహ్‌ను సందర్శించుకోవడం కోసం వెళ్ళు చున్నాము. మేము కాలినడకనే వెళ్ళుచున్నాము, బాగా చలివేస్తుంది. నీవే మమ్ము కరిణించుము. మా కొరకు మా ప్రయాణంను సులువతరంగా చేయుము. ఈ ఎదురు గాలులను నిలిపివేయుము. చివరి దుఆ పదాలు నోటిలో ఉండగానే ఒక్కసారిగా గాలి దిశ మారిపోయింది. ఎదురుగా

వీస్తున్న గాలి ఒక్కసారిగా వెనుక నుండి ముందుకు వీస్తూ పోయింది. అలా ప్రయాణానికి సహకారంగా మారిపోయింది. గాలిలో ఎగిరి పోతున్నట్లుగా అనిపించసాగింది. కొద్ది సమయంలోనే కాలువ వద్దకు చేరుకున్నారు. ఆ ప్రాంతానికి చేరుకోగానే చిన్న చిన్న చినుకులు వర్షించడం ప్రారంభించాయి. కాలువ వద్ద ఒక కుటీరం ఉన్నది. అందులోకి చేరుకున్నాము. ఆ రోజులలో గుర్దాస్‌పూర్ జిల్లా రహదారులన్నింటిలో దోపిడీలు, దొంగతనాలు జరుగుతుండేవి. దీపం వెలిగించి చూడగా కుటీరం ఖాళీగా ఉన్నది. అందులో రెండు పిడికలు ఒక ఇటుక పడి ఉన్నాయి. ముగ్గురు ఆ మూడింటిని తమ తలల క్రింద పెట్టుకొని నేలపై పడుకున్నారు. కొంత సమయం తరువాత కన్నులు తెరిచి చూడగా ఆకాశంలో నక్షత్రాలు కనిపించసాగాయి. ఆకాశం కూడ నిర్మలముగా ఉన్నది. మేఘాలు, తుఫాన్‌ల ఆనవాళ్ళు కూడ కనిపించడం లేదు. అలా నెమ్మదిగా మరల ప్రయాణం ప్రారంభించాము. సహరి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో గారి ఆహార వస్త్రములో చేశాము.

ఉదయం వేళ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలసి గ్రహణపు నమాజ్‌ను చదివినారు. మౌల్వీ ముహమ్మద్ అహసన్ అమ్రూహీ గారు మస్జిద్ ముబారక్ కప్పుపై చదువించారు. సుమారు మూడు గంటల వరకు ఈ నమాజ్ కొనసాగింది. చాలా మంది మిత్రులు గాజు అద్దాలపై సిరాను రాసి గ్రహణాన్ని వీక్షించసాగారు. గ్రహణం ప్రారంభం కావడంతోనే ఒకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిధికి చేరుకొని సూర్యునికి గ్రహణం పట్టిందని విన్నవించుకున్నారు. హుజూర్ (అ) ఆ సిరా పూసిన అద్దంలో నుండి గ్రహణాన్ని వీక్షించగా కేవలం కొద్దిగా మాత్రమే కనిపించసాగింది. దానిని చూసి హుజూర్ (అ) ఎంతో విచారంతో ఈ గ్రహణాన్ని మనం మాత్రం చూశాము, కాని ఇది ఇంత చిన్నదిగా ఉన్నందున సాధారణ ప్రజానికం దీనిని సరిగా చూడలేరు. ఇలా ఒక గొప్ప అద్భుత సంకేతము అనుమానస్పధముగా మిగిలిపోవును అని అన్నారు. హుజూర్ (అ) అనేక సార్లు ఈ విషయాన్ని ఉచ్చరించారు. కొంత సమయం తరువాతే గ్రహణ స్థాయి పెరుగుతూ పోయింది. చివరికి సూర్యుని అధిక భాగము గ్రహణంతో నిండిపోయింది. (అస్‌హాబే అహ్మద్, సంపుటి 1, పుట 92-94, హజ్రత్ మిర్జా అయ్యూబ్ భేగ్ గారు రజి).

**గ్రహణ సంకేతమును చూసి బైఅత్‌చేయు అనుచరుల ఘటనలు:-**

ఇమాం మహ్ది సత్య నిదర్శనం కోసం ఈ భవిష్యవాణి చాలా ప్రాముఖత్యను సంతరించుకున్నది. కావున ఈ భవిష్యవాణి పూర్తి కాగానే ధార్మిక పండితులు వారి విజ్ఞానం మేరకు తిరస్కరించారు. ముసల్మానులను కూడ సాధ్యమైనంత వరకు ఆ సత్యనిదర్శనాన్ని స్వీకరించకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కాని వేలాది మంది సహృదయులకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము లభించినది. ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెలిపారు.

" నా కొరకే సూర్య చంద్ర గ్రహణాలు ప్రదర్శించబడ్డాయి. వందలాది మంది ఆ గ్రహణాలను చూసి అహ్మదియ్య జమాఅత్‌ను స్వీకరించారు. ఈ సూర్య చంద్ర గ్రహణాల వలన మాకు చాలా ఆనందం కల్గింది, వ్యతిరేకులు అవమానించబడ్డారు. వారు ప్రమాణ పూర్తిగా తెలుపగలరా! ఇలాంటి అద్భుత సందర్భాలలో మేము మహ్దియే మౌవూద్‌గా వాగ్దానం చేసినప్పుడు సూర్య చంద్రులకు గ్రహణం పట్టింది. కాని అరబ్ ప్రాంతాలలో ఎవరు కూడ వాగ్ధానం చేయలేదు. అయినా కూడ వారి ఆలోచనలకు భిన్నముగా బహిర్గతమైనందుకు వారి మనస్సులు బాధపడినట్లు ఉన్నాయి, ఇందులో తమకు అవమానం జరిగిందని భావిస్తున్నట్లున్నారు. ఇదే వారి మనో కోరికా. " (అన్వారుల్ ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 33)

ఇంత గొప్ప సంకేతములను చూసి అహ్మదియ్యత్‌లో చేరిన సహృదయుల సంఘటనలు అనేకముగా మనకు లభిస్తుంటాయి. వాటిలో నుండి రెండింటిని ఇక్కడ ప్రస్తావించెదము:

(1) హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ స్వయముగా తమ అనుభవంను గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు: " చాలా గడిచిన కాలపు విషయం. సుమారు 1966కు చెందినదై ఉంటుంది. నేను సర్గోదా ప్రాంతంలో వఖ్ఫేఆర్జి కోసం వెళ్ళాను. ఆ ప్రాంతానికి చెందిన ఒక సుదూర గ్రామానికి చేరుకున్నాము. అక్కడ ఒక చాలా పెద్ద వయస్సు గల వృద్ధురాలు కనిపించింది. మేము వారితో రబ్వా నుండి వచ్చాము, అహ్మదీయులము అని పరిచయం చేసుకోగా, ఆ వృద్ధురాలు కూడ నేను అహ్మదీయురాలినే మేము సూర్య చంద్ర గ్రహణాలను చూసి ఆ కాలంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించాము అని చెప్పింది. మరల ఆ వృద్ధురాలు ఈ విధముగా తెలిపారు: నేను పిన్న వయస్కులో ఉన్నాను. మా తల్లిదండ్రులు కూడ ఉన్నారు. ఆ ప్రాంతం పూర్తిగా అడివిలో ఉన్నది. ఆ అడివి ప్రాంతపు ప్రజలు కూడ సూర్య చంద్ర గ్రహణాలను చూసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. అల్లాహ్ తాలా వందాలాది మందికి ఈ సూర్యచంద్ర గ్రహాణాల వలన మార్గదర్శనంను చూపాడు. "(జుమా ప్రసంగం జూన్ 30, 2006)

హజ్రత్ గులాం ముహమ్మద్ సాహెబ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెల్పినారు: "మాగ్రామంలో అందరి కన్న ముందుగా బదరొద్దీన్ అనే ఒక మౌల్వీ ఉండేవాడు. ఆ రోజులలో ఒక గ్రామస్థుడి వయస్సు సుమారు 15 సంవత్సరాల వరకు ఉంటుంది. అతడు మౌల్వీ బదరొద్దీన్ ఇంటి ముందు వారి వెంటనే నిలబడి యున్నాడు. అంతలోనే సూర్యునికి గ్రహణం పట్టింది. వెంటనే మౌల్వీ గారు సుబ్‌హానల్లాహ్! మహ్ది గారి సంకేతాలు బహిర్గతమైయ్యాయి. వారు అవతరించు సమయం ఆసన్నమైనది. కొంత కాలం తరువాత ఆ మౌల్వీ అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. మౌల్వీ సాహెబ్ చాలా స్వచ్ఛత స్వాభిమానం గలవారు. సహృదయులు. వారు తమ తల్లి దండ్రులను మరియు భార్యను ఒక సంవత్సర కాలంలోనే తమ ప్రయత్నంతో అహ్మదీయులుగా తీర్చిదిద్దారు. " (జుమా ప్రసంగం మార్చి 20, 2015).

**సూర్య చంద్ర గ్రహణాలను తిరస్కరించడం దైవాగ్రహాన్ని ఆహ్వానించడమే అవుతుంది:**

ఈ అద్భుతమైన సంకేతము ప్రదర్శించబడి నేటికి సుమారు 125 సంవత్సరాలు గడుస్తుంది. కాని బాధ కరమైన విషయమేమనగా నేడు కూడ ముసల్మానులు, ఇతర మతాల వారు ప్రపంచ వాగ్దాత మహ్ది అవతరణ కోసం ఎదురుచూస్తునే ఉన్నారు. కావున దేవుని ఈ దూతను తిరస్కరించడం అనగా దైవాగ్రహాన్ని ఆహ్వానించడమే అవుతుంది. హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెల్పుచున్నారు: ఈ సంకేతాలు ప్రదర్శించబడినప్పుడు ఇంకా మసీహ్ అవతరణ కోసం ఎందుకు ఎదురు చూస్తున్నారు. మసీహ్‌ను ఎందుకు ప్రళయ దినముతో కలుపుచున్నారు. ఇది కేవలం ఒక మొండితనం మాత్రమే. అల్లాహ్ తాలాయే వారికి సన్మార్గంను చూపుగాకా!. మసీహ్ అవతరణను గూర్చి మరొక హదీస్ గలదు, అహ్మదీయులు ఆ హదీస్‌ను ఒక ఆధారముగా ఎప్పుడు వారికి చూపించినను దానిని ఖండించు శక్తి వ్యతిరేకులకు లేదు. అది సూర్యచంద్ర గ్రహణాలు. ఈ సంకేతాన్ని మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనం కోసం చూపిస్తుంటాము. .... ఒక ప్రకాశ వంతమైన సంకేతాన్ని ఒక చాలేంజ్ రూపంలో చూపించడం జరుగుతుంది. దీనిని ఇమాం బాకీర్ గారు కూడ విశ్లేషించారు. మసీహ్ మౌవూద్ గారి కాలంలో సూర్య చంద్రులకు గ్రహణాలు పడుతాయి. కావున నేడు ఇంకా మసీహ్ మౌవూద్ ఆసన్న సమయం కాలేదు అని వాధించడం దేవుని ఆగ్రహాన్ని ఆహ్వానించడమే అవుతుంది. "(జుమా ప్రసంగం ఫిబ్రవరి 3, 2006, ఖుత్బాతే మస్రూర్, సంపుటి 4, పుట 72).

آسماں میرے لئے تُونے بنایااِک گواہ
چانداورسورج ہوئے میرے لئے تاریک وتار
صاف دل کو کثرتِ اِعجاز کی حاجت نہیں
اِک نشاں کافی ہے گر دِل میں ہے خوفِ کردگار
ہے کوئی کاذِب جہاں میں لاؤلوگو کچھ نظیر
میرے جیسی جس کی تائیدیں ہوئی ہوں بار بار

అల్లాహ్ తాలా ముసల్మానులకు మరియు అన్య మతస్థులకు ఈ అద్భుత సంకేతాలను అర్థంచేసుకొని వాగ్దాత మసీహ్ మౌవూద్‌ను స్వీకరించు భాగ్యమును ప్రసాదించుగాకా! (ఆమీన్).

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యత, వారి (అ) రచనల ఆధారముగా:

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతపై ఎంత సంభాషించినను తక్కువే అవుతుంది. నేడు కూడ ప్రపంచపు ఒక భాగము, అధికులతో కూడిన ఒక వర్గము వారి (అ)ని విశ్వసించు భాగ్యమును కోల్పోయినది. ఇందుకు బాధ పడవలసిన పని లేదు. సాక్ష్యాలతో, ఆరాధాలతో మనం ప్రపంచాన్ని ఎప్పుడో జయించాము. గత 125 సంవత్సరాలుగా ఈ విజయ ప్రాంతం మన ఆధీనంలోనే ఉన్నది, ఇకపై కూడ ఎల్లప్పుడు మన వద్దనే ఉండును. ఇక సంఖ్యాపరమైన విజయమును చూసినచో అది కూడ దూరంగా లేదు. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంఖ్యా పరమైన జమాఅత్ విజయమును గూర్చి కూడ భవిష్యవాణి చేశారు. వారిట్లనిరి. అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను అన్ని దేశాలలో వ్యాపింపజేయును. ఆధారాలు, నిదర్శనాల దృష్ట్యా అందరిపై విజయమును ప్రసాదించును. ఆధారాలు, నిదర్శనాల విజయం నేను ముందుగా తెల్పినట్లు నేడు కూడ మన ఆధీనంలోనే ఉన్నది. అదే విధముగా సంఖ్యపరమైన విజయం ఎప్పుడు సిద్ధిస్తుంది? అని సమయం, ప్రామాణికంను చూసినచో ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా భవిష్యవాణి చేసిరి. వారిట్లనిరి:

"నేటి నుండి మూడవ శతాబ్దం పూర్తి గాకముందే ఏసుక్రీస్తు కోసం ఎదురు చూసే ముసల్మానులు, క్రైస్తవులు పూర్తిగా నిరాశ, నిస్పృహ చెంది, వారి అసత్య సిద్ధాంతమును వదలివేయుదురు. ప్రపంచములో ఒకే ధర్మముండును, ఒక మార్గదర్శకుడు ఉండును. నేను విత్తడం కోసం వచ్చాను, కావున నా హస్తాల ద్వారా విత్తడం జరిగింది. ఇకపై అది పెరుగును, పుష్పములు వచ్చును, ఫలము లిచ్చును. దానిని అడ్డుకునేవారు ఎవరు లేరు."
(తజ్‌కురతు ష్షహాదతైన్, రూహాని ఖజాయిన్ సంపుటి20, పుట 67).

తజ్‌కురతు ష్షహాదతైన్‌ను 1903లో రచించారు, ఈ భవిష్యవాణి చేసి నేటికి 115 సంవత్సరాలు గడిచినది. మూడవ శతాబ్దం పూర్తి అవడానికి 185 సంవత్సరాలు మిగిలియున్నవి. 185 సంవత్సరాల తరువాత ప్రపంచము మొత్తంమీద అహ్మదియ్యత్ విజయము సాధించును. అల్లాహ్ కోరుకున్నచో అంతకన్న తక్కువ సమయంలో కూడ అహ్మదియ్యత్ ప్రపంచముపై విజయం సాధించవచ్చును. ఇలా జరుగునని మనం అల్లాహ్‌పై నమ్మకాన్ని కల్గి యున్నాము, ఓ అల్లాహ్! అతి తొందరలో ఇస్లాం, అహ్మదియ్యత్‌కు విజయంను ప్రసాదించుము. (ఆమీన్).

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనపు ఆధారాలు అనేకముగా ఉన్నాయి. మేము వాటిలో నుండి వేటిని ప్రస్తావించాలి, వేటిని ప్రస్తావించకూడదు. ఏ కోణంలో చూసిన మనపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత బహిర్గతమగును. ఖాదియాన్ అనబడే ఒక చిన్న గ్రామము నుండి వెలువడిన ఒక చిన్న పిలుపు నేడు ప్రపంచములోని 212 దేశాలలో మారుమ్రోగుతుంది. ప్రపంచము నేడు జమాఅత్‌ను గుర్తిస్తుంది. పైగా ఎంతో గౌరవ, మర్యాదలనిస్తుంది. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ వివిధ దేశాల పార్లమెంటు సభలలో ఇస్లాం యొక్క మహత్తరమైన, శాంతి ప్రదమైన బోధనలను పరిచయం చేస్తూ ప్రసంగిస్తున్నారు. ప్రపంచము వారిని శాంతిదూతగా గుర్తిస్తుంది. నేడు ప్రపంచానికి వారి నాయకత్వం, వారి బోధనలు, వారి మార్గదర్శకం కావాలని అంగీకరిస్తున్నారు.

హుజూర్ అన్వర్ అక్టోబర్ 2018లో అమెరికా మరియు గోయిటేమాలాలో పర్యటించారు. దివి. 21 అక్టోబర్ 2018, ఆదివారం రోజు హుజూర్ వాషింగ్‌టన్ నుండి హ్యూస్టన్‌కు ప్రయాణించిరి. 2:35 నిమిషాలకు యునైటెడ్ ఎయిర్ లైన్ విమానం యుఏ484 వాషింగ్‌టన్ దుల్లాస్ విమానశ్రయం నుండి హ్యూస్టన్‌లో గల జార్జిబుష్ అంతర్జాతీయ విమానశ్రయం వైపు ప్రయాణించినది. గగనతలంలోకి ఎగిరిన కొద్ది సేపటికే పైలెట్ కేబిన్ నుండి హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ మన విమానంలో ప్రయాణం చేస్తున్నారు. మేము వారికి స్వాగతం పలుకుచున్నామని ప్రకటించారు. ఆపై హుజూర్ అంతర్జాతీయ శాంతిదూతయని, ప్రపంచములో మత స్వాతంత్రము, సామరస్యం, శాంతి స్థాపన కొరకు ప్రయత్నిస్తు న్నారని కూడ పరిచయం చేయడం జరిగింది.

మేము ఇక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటణల సత్యతను గూర్చి ప్రస్తావిస్తూ వారి సత్యతకు అసంఖ్యాక ఆధారాలున్నాయని తెల్పినాము. ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లలో పొందుపర్చిన భవిష్యవాణుల దృష్ట్యా, ఈ సమాజపు మహాత్ముల భవిష్యవాణుల దృష్ట్యా, స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పూర్తి అయినా భవిష్యవాణుల దృష్ట్యా, వారి ద్వారా బహిర్గతమైన అద్భుతాలు, సంకేతాల దృష్ట్యా, వారి తరువాత కొనసాగుచున్న ప్రవక్తృత్వ విధానపు ఖిలాఫత్ వ్యవస్థ దృష్ట్యా, వారి ఖలీఫాల ద్వారా పూర్తి గావించబడిన భవిష్యవాణుల దృష్ట్యా, అద్భుతాలు, సంకేతాల దృష్ట్యా, జమాఅత్ అభివృద్ధి, ప్రగతి దృష్ట్యా, జమాఅత్ ఉపశాఖల దృష్ట్యా, ప్రచారం, ప్రచురణల దృష్ట్యా, ఒకే ఖిలాఫత్ ఆధీనంలో ఏకమయ్యే విధానపు దృష్ట్యా, ముబల్లిఘీన్, ముఅల్లిమీన్, ప్రచారకర్తల దృష్ట్యా, ప్రపంచములో నిర్వహించబడుచున్న వార్షిక బహిరంగ సభల ప్రగతి, ప్రభావాల దృష్ట్యా, ఇస్లాం కొరకు తమను తాము అర్పించుటకై వఖ్ఫే నౌ వంటి గొప్ప సైన్యం దృష్ట్యా, చందాలు, ధన త్యాగాల దృష్ట్యా, శత్రువుల వినాశనం, అవమానం, అపజయంల దృష్ట్యా వారి (అ) సత్యత ప్రకాశ వంతమైన సూర్యుని వలె నిరూపితమైనది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శత్రువుల అపజయాలు, అవమానాలు, వినాశనంలకు చెందిన కొన్ని విశ్వాసభరిత ఉపదేశములను ఈ క్రింద పేర్కొనడం జరుగుతుంది.

### మసీహ్ మౌవూద్ మరణంను గూర్చి దైవవాణి ప్రచురించిన వారే ముందుగా మరణించారు:-

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

"కొన్ని మస్జిద్‌లలో నేను మరణించాలని తమ ముక్కులను రాసుకున్నారు, (పదే పదే నమాజ్‌లు చేసేవారు). కొందరు అనగా మౌల్వీ గులాం దస్తఘీర్ ఖసూరి తన పుస్తకములో మరియు మౌల్వీ ఇస్మాయిల్ అలీఘడ్ నా గూర్చి ఒకవేళ ఇతడు అసత్యుడైనచో మనకంటే ముందే మరణించును, ఇతడు మనకన్న ముందు తప్పక మరణించును, ఎందుకనగా ఇతడు అసత్యుడని ఖచ్చితమైన తీర్పును వెల్లడించారు. కాని వారు తమ పుస్తకాలను ప్రచురించి వ్యాపింపజేయగా వారే త్వరగా మరణించారు. అలావారి మరణమే ఎవరు అసత్యులెవరో తీర్మాణం చేసింది. అయినా కూడ ఈ ప్రజలు గుణపాఠంను నెర్చుకోవడం లేదు. లఖూఖేకు చెందిన మోహియొద్దీన్ నా మరణంను గూర్చి దైవవాణిని ప్రచురించెను, కాని త్వరలోనే అతడే మరణించెను. ఇదొక గొప్ప నిదర్శనం కాదా!. మౌల్వీ ఇస్మాయిల్ ప్రచురించెను, మరణించెను. మౌల్వీ గులాం దస్తఘీర్ తన పుస్తకములో అతని మరణం కన్న ముందే నేను మరణించెదనని ఎంతో గొప్పగా ప్రచురించాడు, కాని చివరికి అతడే ముందుగా మరణించాడు. ఫాద్రి హమీదుల్లాహ్ పేషావరి నా మరణంను గూర్చి 10 నెలల వ్యవధిని ప్రకటిస్తూ భవిష్యవాణి చేసి ప్రచురించెను, అతడే మరణించెను. లేఖ్రామ్ నా మరణంను గూర్చి మూడు సంవత్సరాల వ్యవదిని ప్రకటించాడు, అతడే మరణించాడు."
(తోహ్ఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 45)

### మసీహ్ మౌవూద్ మరణించాలని దుఆ చేసిన వారి మెడకే మరణం చుట్టుకొంది.

" ప్రవక్త (స) కాలం తరువాత నా శత్రువులకు కాకుండా మరే దైవజనుని, ఏ సత్యప్రియుని వ్యతిరేకులకు ఇంతటి స్పష్టమైన అపజయం, అవమానం లభించినట్లు నేను ఏమాత్రం నమ్మలేను. వారు నా ప్రతిష్టను భంగపర్చుటకు దాడి చేయగా వారే అప్రతిష్టకు గురైనారు. నా ప్రాణాలపై

దాడి చేస్తూ అతని సత్యఅసత్యాల ప్రమాణికం వారి కన్న ముందు నేను మరణించడాన్నే ప్రకటించారు, కాని వారే ముందుగా మృత్యువాత పడ్డారు. మౌల్వీ గులాం దస్తఘీర్ పుస్తకం చాలా కాలం క్రితమే ప్రచురించబడింది. అతడు ఎంతటి సహసంతో వ్రాసాడో చూడండి. మా ఇరువురిలో అసత్యవంతుడు ముందుగా మరణించును. కాని అతడే ముందుగా మరణించెను. దీని ద్వారా తెలియునదేమనగా, నా మరణంను ఆశించు వారు, అల్లాహ్‌తాలాతో మా ఇరువురిలో అసత్యవంతునికి ముందుగా మరణ మివ్వమని దుఆ చేసిరి. ఫలితముగా వారే ముందుగా మరణించిరి. ఇలా ఒకరు ఇద్దరు కాదు ఏకంగా ఐదుగురు ఇలా చేశారు. చివరికి ఈ ప్రపంచమును వీడి వెళ్ళారు."

(తోహ్‌ఫ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 46)

**ఒక ప్రపంచాన్ని బానిస వలే అంకితం చేసెను.**

**భూమంచుల వరకు కీర్తిని ప్రసాదించెను.**

అందరి కన్న ముందు మౌల్వీ ఇస్మాయిల్ అలీఘడ్ నన్ను వ్యతిరేకిస్తూ మాలో అసత్యవంతుడు ముందుగా మరణించునని ప్రకటించెను. బహుశా అతడు మరణించి 10 సంవత్సరాలు గడిచి ఉంటాయనే వాస్తవం మీకు తెలిసె ఉంటుంది. మట్టిలో ఇప్పుడు అతని ఎముకలు కూడ దొరకవు. ఆ తరువాత పంజాబ్‌లో మౌల్వీ గులాం దస్తఘీర్ ఖసూరి వ్యతిరేకించెను. తనకు తాను గొప్పవాడినని భావించెను. అతడు కూడ తన పుస్తకములో నన్ను వ్యతిరేకిస్తూ మాలో అసత్యవంతుడు ముందుగా మరణించునని ప్రకటించెను. గులాం దస్తఘీర్ మరణించి చాలా సంవత్సరాలు అవుతుంది. ఆ పుస్తకం ప్రచురించబడింది. అదే విధముగా మౌల్వీ రషీద్ అహ్మద్ గంగూయి వ్యతిరేకించెను. నాకు వ్యతిరేకముగా ఒక ప్రకటణను ప్రచురించెను. అసత్యున్ని శపించెను. కొన్ని రోజులకే అంధుడైనాడు. వారిని చూసి గుణపాఠం నేర్చుకొండి. ఆ తరువాత లఖూఖేకు చెందిన మౌల్వీ గులాం మోహియొద్దీన్ వ్యతిరేకించుటకు నిలబడెను. అతడు కూడ ఇలాంటి దైవవాణిని ప్రచురించెను, చివరికి అతడే తొందరగా ఈ ప్రపంచము నుండి కనుమరుగయ్యేను. ఆ తరువాత అబ్దుల్ హఖ్ ఘజన్వీ వ్యతిరేకించెను. తనకు పోటిగా ముబాహిలా చేస్తూ అసత్యున్ని దేవుడు శపించుగాకా! శుభములన్నింటి నుండి దూరం చేయును గాకా! ప్రపంచీకులలో అతనికి ఎలాంటి ఆమోదపు సంకేతములే ఉండకపోవును గాకా!, అని దుఆ చేసెను. ఆ దుఆల ఫలితము ఎలా ఉండెనో, ఇప్పుడు అతడు ఏ స్థితిలో ఉన్నాడో, మేము ఏ స్థాయిలో ఉన్నామో మీరు చూసే ఉంటారు. ఆ ముబాహిలా తరువాత అల్లాహ్ తాలా అన్ని రంగాలలో నాకే ప్రగతిని నొసెంగెను. ఆకాశం నుండి, భూమండలం నుండి గొప్పగొప్ప సంకేతాలను ప్రదర్శించెను. ఒక ప్రపంచాన్నే నావైపు మళ్ళించెను. ముబాహిల జరిగిన సమయంలో కేవలం 40 మంది మిత్రులే నాతో ఉండేవారు. నేడు ఆ మిత్రుల సంఖ్య 70వేలకు చేరింది. నేటి వరకు 2 లక్షల పైబడి ఆర్థిక విజయాలను సాధించాను. ఒక ప్రపంచాన్ని బానిసవలే అంకితం చేసెను. భూమంచుల వరకు నాకు కీర్తిని ప్రసాదించెను. ముందుగా ఖాదియాన్ రమ్ము. అభిమానుల సైన్యం ఏ విధముగా ఇక్కడ గూడారాలను వేసుకొని ఉందో చూడండి. ఆ తరువాత అమృతసర్‌లో అబ్దుల్ హఖ్ ఘజన్వీని ఏ కొట్టు వద్దనో, రోడ్డుపైనో ఏ స్థితిలో నడుస్తున్నడో చూడండి. అప్పుడు వాస్తవం తెలుస్తుంది. దేవుని శక్తి ఎంతో స్పష్టముగా నాకు సహక రించుటకు ఆకాశం నుండి దిగివస్తుంది. కాని వీరు మాత్రం గుర్తు పట్టడం లేదు. ఎంతటి విచారకరం!.

(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 409).

**ఒకవేళ వెయ్యిమంది మౌల్వీలు మసీహ్ మౌవూద్ మరణం కొరకు దుఆ చేసినను, వారందరు నాశనమై పోవుదురు.**

" నా అద్భుతాల వెలువడికి నా శత్రువులలో కొందరు కారకులైనారు. వారు నన్ను తమ వ్యతిరేకిగా భావించి, మాలో అసత్యుడు ముందుగా మరణించాలని దుఆ చేశారు. నేను తెల్పినట్లు మౌల్వీ గులాం దస్తఘీర్ ఖసూరి, మౌల్వీ ఇస్మాయిల్ అలీఘడ్, అదే విధముగా అసత్యున్ని శపించిన వారిలో ముహమ్మద్ హుస్సేన్ గలడు. ఆ తరువాత వారందరు మరణించారు. ఒకవేళ వెయ్యి మంది మౌల్వీలు నన్ను తమ ప్రత్యర్థిగా భావించి, మాలో అసత్యుడు అందరికన్న ముందు మరణించాలని దుఆ చేసినచో తప్పకుండా ఆ మౌల్వీల బృందం మరణించునని గుర్తుంచుకోగలరు. వీరందరు మరణించారు. గర్వితుడైన ఏ మౌల్వీకైన ఈ అద్భుతంలో ఏమైన సంశయం గలదా?."(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 466).

**ఈ పరంపరకు చెందిన వేలాది శత్రువులు ప్లేగ్ వ్యాధితో మరణించిరి.**

"బహుశా 9 సంవత్సరాలవుతుంది. సిర్రుల్ ఖిలాఫ పుస్తకంలోని 62వ పుటలో వ్యతిరేకులు వినాశనం చెందాలని, ప్లేగ్‌వ్యాధి వెలువడాలని దుఆ చేయడం జరిగింది. కావున నేటి వరకు వేలాది వ్యతిరేకులు ప్లేగ్‌వ్యాధి మరియు ఇతర విపత్తుల ద్వారా నాశనమైనారు. ఆ దుఆ ఇలా గలదు. "ఓనా ప్రభువా! ప్రతి దుష్టుడిని ప్లేగ్‌వ్యాధికి గురిచేయ్యి, ఏదేని విపత్తుతో నాశనంచేయ్యి, లేదా మరే విధముగానైన శిక్షించుము. బాధల నుండి నాకు విముక్తి కల్గించుము, నా శత్రువును ముక్కలు ముక్కలు చేయ్యి, మట్టిలో కలిపివెయ్యి, మట్టిలో క్రిందికి మీదికి కలుపుము." ఫలితముగా దేశంలో ప్లేగ్‌వ్యాధి సోకింది. ఈ జమాఅత్‌ను వ్యతిరేకించు వేలాది శత్రువులు నాశనమైపోయారు. తరువాత సంభవించు వాటిని గూర్చి తెలియదు. కొందరు ఎన్నుకోబడిన మౌల్వీలు అంధులైనారు, మరి కొందరు చెవిటివారైనారు, మరి కొందరు పిచ్చివారైనారు, వారిలో చాలా మంది మరణించారు. ఈ దుఆ ఫలితముగా మౌల్వీ షాదీన్ పిచ్చివాడైనాడు, రషీద్ అహ్మద్ అంధుడైనాడు. ముహమ్మద్ భక్ష్ ప్లేగ్‌వ్యాధితో మరణించెను, లుధియానకు చెందిన ముగ్గురు మౌల్వీలు మరణించెను. ముహమ్మద్ హసన్, గులాం దస్తఘీర్ ఖసూరి, మోహియొద్దీన్ లఖూఖే కూడ నాశనమయ్యెను. అస్గర్ అలి ఒక కంటి చూపు పోయెను. మౌల్వీ ముహమ్మద్ హుస్సైన్ **అఫ్సిర్** దుఆ పరిధిలోకి చేరెను. (నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 534). **సమాప్తం.**

(1వ పేజి తరువాత) కాని, అందుకు గాను వారు "నేను 27 రోజులు వ్యవధిలో సిర్రుల్ ఖిలాఫా కు భిన్నముగా మరొక అద్భుతమైన రచన చేస్తాను " అని పత్రికా పూర్వకముగా ఒప్పంద ప్రకటన ఇవ్వండి. ఒకవేళ మీరు నిర్ణయిత వ్యవధిలో పుస్తక రచన చేసినచో ఆ నగదును పూర్తిగా వారి స్వంతం చేయడమే గాకుండా ఇంత కాలం మేము వారిని మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ అని పిలువకుండా షేక్ గారు , షేక్ గారు అని పిలిచినందుకు మా తప్పే అని, పైగా వారు గొప్ప పండితులని, భాషాపాండిత్యం గలవారని, హదీస్‌లను వారు అర్థం చక్కగా అర్థం చేసుకున్నారని, అవే ఆమోధయోగ్యమని మేము నిరభ్యంతరంగా ప్రచురిస్తాము.

వారికి ఏ స్థాయిలో విజయం చేకూరుతుందో ఇప్పుడు చూడండి. ఈ విజయం తరువాత వారికి నగదు కూడబెట్టడం కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేయవలసిన అవసరమే ఉండదు. లేదా ఉద్యోగంను వదలి వేయడానికి సిద్ధపడవలసిన అవసరం ఉండదు. ఎందుకనగా మీరు నాతో పోటి పడి, నాపై అవతరించిన దైవవాణి అసత్యమని నిరూపించినచో నా పరంపరయే అంతమవుతుంది. కావున దేవుని ప్రమాణ పూర్తిగా తెల్పునదేమనగా, ఒకవేళ నీకు అరబి భాషపై పట్టు ఉన్నచో లేదా ఏ కొద్ది మాత్రం అవగాహన ఉన్నను ఈ సారి పోటి నుండి తప్పుకోకూడదు. ఒకవేళ మా రచనలో తప్పులు నిరూపించినచో నీవు చేసిన తప్పులకు భిన్నముగా ఎన్ని తప్పులు నిరూపించెదవో వాటిలో ఒక్కొక్క తప్పుకు ఒక్కొక్క రూపాయి ఇవ్వబడును. జులై 25, 1894వరకు ప్రకటనను ప్రచురించుకోవచ్చును. ఒకవేళ మీరు జులై 25, 1894 వరకు ఈ ప్రకటనను ఏదేని పత్రికలో ప్రచురించనిచో ఈ పోటి నుండి కూడ పారిపోయినట్లుగా భావించబడును. (సిర్రుల్ ఖిలాఫ, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 417).

సయ్యదినా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం తరువాత కాలంలో ఆ నగదును పెంచుతూ రెండు రూపాయలుగా ప్రకటించారు. కాని తప్పులను చూపించడం మరియు బహుమతిని తీసుకోవడం కొరకు హుజూర్ (అ) కొన్ని నిబంధనలను విధించారు. ఆ

నిబంధనలను గూర్చి స్వయముగా హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెలిపారు:

సాధారణముగా లోపాలు ఎత్తి చూపేవారు చాలా తొందర పడుతుంటారు. ప్రత్యేకించి ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మా అరబి పుస్తకాన్ని లోపాన్వేషణ దృష్టితోనే చూస్తుంటారు. వారిలో ఉన్నటు వంటి అంధాకారము, అసూయల వలన లేఖకుడి తప్పిదాన్ని కూడ లోపంగా పరిగణిస్తుంటారు. కాని వాస్తవానికి ఒక పదాన్ని ఒక చోట పొరపాటున వ్రాసి ఆదే పదాన్ని ఇతర చోట్ల సరిగా వ్రాయకుండా ఉన్నచో దానిని మా అరబి వ్యాకరణపు లోపంగా మేము స్వీకరిస్తాము. కాని ఒక చోట పొరపాటున తప్పుగా వ్రాసినచో అదే పదాన్ని అదే విధానాన్ని ఇతర పది ఇరవై మరియు యాభై చోట్ల సరిగా వ్రాసినపుడు, న్యాయబద్ధముగా, విశ్వాస పూర్వకముగా చూసినచో దానిని తప్పుగా గాకుండా కేవలం లేఖకుడి తప్పిదముగానే భావించాలి. నిజానికి చూసినచో ఈ పుస్తకమును ఎంత త్వరగా లిఖించారనగా దానిని పరిశీలించినచో లేఖకులు తమపై దౌర్జన్యం చేసుకున్నట్లు అర్థమవుతుంది, అదే విధముగా ఈ రచనను ఒక దైవాద్భుతముగా భావించవలసి ఉంటుంది. పవిత్ర ఖుర్‌ఆన్ కాకుండా మానవులు రచించిన ఏ గ్రంథంకూడ తప్పిదాలు, పొరపాట్లు లేకుండా లేకపోలేదు. ప్రజలు ఉమ్ర ఉల్ ఖైస్ మరియు హరీరి రచనల నుండి కూడ తప్పులను వెలికి తీస్తున్నారనే విషయాన్ని బటాల్వీ గారు కూడ ఏకీభవిస్తుంటారు. కావున ఒకవేళ ఎవరైన ఉమ్ర ఉల్ ఖైస్ మరియు హరీరి నుండి యాదృశ్చికముగా ఒక తప్పిదాన్ని పట్టుకున్నచో ఆ వ్యక్తి ఆయా కవుల స్థాయికి చేరినట్లుగా భావించవచ్చునా?. అలా ఎన్నడు భావించలేము. తప్పిదాలను సరిచేయడం కష్టమైన పని. కాని ఒక సాధారణ మానవుడు , ఒక అజ్ఞాని కూడ లోపాలను ఎత్తి చూపగలడు. మేము రచించిన హిమామతుల్ బుష్రా మరియు నూరుల్ హఖ్‌లకు పోటిగా రచనలు చేయుటకు నిర్ణయించబడిన చివరి తేది 30 జూన్ 1894 కాగా, ఆ తేది కూడ గడిచిపోయింది. కాని ఏ మౌల్వీ కూడ ఆయా రచనలకు భిన్నముగా రచనలు చేస్తామని, అందుకోసం బహుమాన నగదును జమా చేయాలని ఎలాంటి దరఖాస్తులు చేయలేదు. కావున ఆ సమయం కూడ గడిచిపోయింది. ఆ వారు తప్పులను ఎత్తి చూపడం కొరకు అసమర్థులు, అసూయా పరులు వ్యవహరించునట్లుగా చాలా వరకు ప్రయత్నాలు చేశారు. కొందరు తొందరపాటు తత్వం గలవారు లేఖకుల కొన్ని లిఖితపరమైన తప్పిదాలను లేదా యాదృశ్చికముగా చోటు చేసుకున్న తప్పిదాలను చూపుతూ బహుమానం పొందాలని ఆకాంక్షించారు కాని, కొద్ది సేపు కూడ నిగూఢదృష్టితో ఆ ప్రకటనను చూడలేదు. ఒక్కొక్క తప్పుకు ఒక్కొక్క రూపాయి నగదు బహుమతి పొందుటకు గల నిబంధన ఏమిటనగా ప్రత్యర్థి ముందుగా ఒక సంచికను రచించాలి. అలా కానిచో ఈర్ష్యపరుడు ఎవరైన కూడతన స్వప్రయోజనాల కొరకు పరిజ్ఞానం లేకున్న లోపాలను ఎత్తిచూపు తుండడం సహజం. ఇలాంటి వారు ప్రపంచంలో లక్షలలో, కోట్లలలో ఉంటారు, మరి ఎవరి ఎవరికని బహుమానం ఇవ్వాలి. కావున ముందుగా మా సంచిక సిర్రుల్ ఖిలాఫకు భిన్నముగా ఒక సంచికను రచించాలి. ఆ తరువాత వారి సంచిక ఎలాంటి తప్పులు, లోపాలు లేకుండా ఉండాలి. పైగా సిర్రుల్ ఖిలాఫాకు సరితూగునట్లుగా అనర్గాళముగా, సులువుగా ఉండాలి. అప్పుడు మాతో కేవలం బహుమానంను తీసుకోవడమే గాకుండా ప్రతి తప్పుకు రెండు రూపాయలను మేము చేసిన వాగ్దానము మేరకు పొందవచ్చును. అలా కాకుండా కేవలం లోపాలను ఎత్తిచూపినచో అది సిగ్గుమాలిన పనిగా అనబడుతుంది. వస్సలాము అలా మనిత్తబఅల్ హుదా (316).

ఇప్పుడు మేము ఇక్కడ సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని ఉపదేశములను మీ ముందు ప్రస్తావించెదము. ఆయా ఉపదేశాల ద్వారా షేక్ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీకి అరబి భాషలో ఎలాంటి ప్రావీణ్యత లేదని అర్థమవుతుంది. వారు ఎన్నడు కూడ అరబి భాషలో ఎలాంటి కవిత్వంను గాని, పుస్తకమును గాని వ్రాయలేదు. అంతేగాకా ఫార్సి భాషలో కూడ వారికి ఎలాంటి పరిజ్ఞానం లేదు. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు:

"షేక్ బటాల్వీ గారు తమ అవివేకంతో మా పుస్తకములో నుండి కొన్ని తప్పులను ఎత్తి చూపారు. మేము విచారంతో వ్రాయున దేమనగా కేవలం అసూయతో, అవివేకంతో సరైన మరియు క్రమబద్ధముగా ఉన్నటు వంటి పదాలను తప్పుడు పదాలుగా చూపసాగాడు. ఒకవేళ ఈ అంశం కొరకు ఏదేని ప్రత్యేక సమావేశమును ఏర్పాటు చేసినచో ఇలాంటి అతి తెలివి ప్రదర్శనలతో ఎలాంటి అవమానాలను ఎదుర్కోవలసి వస్తుందో మేము చూపించే వారము. ప్రళయ దినపు సంకేతములు బహిర్గతము అవుచున్నాయి. ఈ పరిజ్ఞానం మరియు పేరుగాంచిన మౌల్వీకి ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. ఎంతో శ్రద్ధతో బయటికి తీసిన తప్పులన్నింటిని ఒకవేళ ఒకచోటున చేర్చి వ్రాసినచో ఒక పుట లేదా పుట న్నర వరకు చేరుకుంటాయి. వాటిలో అధికముగా లిఖిత తప్పిదాలే కనిపించును. ఎక్కడ ఏమి దొరకనందున మరల సూక్ష్మదృష్టితో పరిశీలించి మూడు తప్పిదాలను బయటికి తీయడం జరిగింది. మిగిలినవి షేక్ గారి అజ్ఞానం మరియు అవివేకంల ఫలితము. వీటి ద్వారా తెలియునదేమనగా, షేక్ గారు ఎన్నడు కూడ లిసానుల్ అరబ్ నిఘంటవును చూడలేదని అర్థమవుతుంది. ఇలాంటి సమయంలో మౌనంగా ఉండి, తమ అజ్ఞానంను బయట పడకుండా దాచుకున్నచో బాగుండేది. షేక్ గారు మా పుస్తకాలకు భిన్నముగా అనర్గాళముగా, సులువుగా ఉండే పుస్తకాలను, పద్యాలను, పాఠ్యాలను రచించాలని మేము కోరుకుంటు న్నాము. ఆపై ఆ వారు నిజానికి తాను మౌల్వీనే అని, అరబి పండితుడను అని మా నుండి బహుమానం కూడ పొందినచో బాగుండేది."

(సిర్రుల్ ఖిలాఫా, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 415).

ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, షేక్ బటాల్వీ గారు ఈ భవదీయుడి అరబి పంక్తుల నుండి వెలికితీసిన తప్పులను నిరూపించినచో బాగుండేది. కాని ప్రస్తుతం ఆ షేక్ గారి మంచితనం, నిసిగ్గతనం ఏస్థాయికి చేరిందనగా మంచివి అతని దృష్టిలో చెడుగా, అనర్గాళముగా ఉన్నటు వంటి పంక్తులు గందర గోళముగా ఉన్నట్లు కనిపించసాగాయి. పైగా ఈ మూర్ఖపు షేక్ ఎక్కడి వరకు తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తాడో చూడాలి. ఎన్ని రకాల అవమానాలను భరిస్తాడో చూడాలి, కొందరు విద్యావేత్తలు, శాస్త్రీయులు అతని మాటలు విని, అతని ఇలాంటి ఆరోపణలను చూసి ఈ వ్యక్తి ఎందుకు ఇంతటి మూర్ఖత్వంలో పడిపోతున్నాడు, ఎందుకు అంధాకారపు బురదలో మునిగిపోతున్నాడు అని ఏడిస్తున్నారు.

(కరామాతే స్సాదిఖీన్, రుహాని ఖజాయిన్ సంపుటి 7, పుట 63).

షేక్ బటాల్వీ గారికి అరబి భాష పట్ల అవగాహన లేదని నేను పాఠకులకు ఖచ్చితముగా తెల్పుచున్నాను. ఆధునిక మరియు అనాధి అరబి భాషలపై పట్టు సాధించిన వారే తప్పులను ఎత్తిచూపగలరు. సామేతలు, జాతీయ పదాలపై కూడ వారికి పట్టు ఉండాలి. వేలాది అరబి కవిత్వాలు వారి దృష్టిలో ఉండాలి. ఆయా కవిత్వాలను అర్థం చేసుకొను, ఆంతర్యమును గ్రహించు పరిజ్ఞానం ఉండాలి. కాని ఈ మౌల్వీగారు ఉర్దు భాషలోనే జీవితాన్ని గడిపారు. అలాంటి వీరికి అనర్గాళమైన మరియు సులువైన భాష పరిజ్ఞానం ఎక్కడి నుండి లభిస్తుంది. రెండు మూడు వందల కవిత్వాలైనన ఈ మౌల్వీ గారు రచించి ప్రచురించినట్లు ఏ ఒక్కరైన చూశారా?. ఒక చిన్న కవితనైన తప్పులు లేకుండా, పొల్లుపోగుండా వ్రాస్తాడనే నమ్మకం కూడ నాకు లేదు. చివరికి ఒక పేజి అయినా తప్పులు దొర్లకుండా అరబి భాషలో అనర్గాళముగా వ్రాయగలడా?, ఆ మొత్తానికి మౌల్వీ గారు ఉర్దు సాహిత్యులు. " (పుట:64).

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారి మరొక నగదు పోటిని తదుపరి సంచికలో మేము పాఠకుల ముందు ప్రవేశపెట్టేదము. ఇన్షా అల్లాహ్. (మన్సూర్ అహ్మద్ మస్రూర్).




మస్జిద్ ముబారక్ (ఇస్లామాబాద్, యు.కే)



మస్జిద్ ఫజల్ (లండన్, యు.కే)



మస్జిద్ నుస్రత్ జహాఁ (కోపన్ హేగన్, డిన్మార్క్)



మస్జిద్ అఖ్సా (రబ్వా, పాకిస్తాన్)



మస్జిద్ మస్రూర్ (వర్జీనియా, అమెరికా)



మస్జిద్ బైతుల్ అహద్ (నగోయా, జాపాన్)



మస్జిద్ బైతుస్సమద్ (బాల్టిమోర్, అమెరికా)



మస్జిద్ బైతుల్ హమీద్ (ఫిల్డా జర్మాని)

అంతర్జాతీయ్య అహ్మదియ్య జమాఅత్ నేడు ప్రపంచ 213 దేశాలలో స్థిరపడింది. అల్‌హందులిల్లాహ్.
ప్రపంచంలోని వివిధ దేశాలలో అహ్మదియ్య జమాఅత్ నిర్మించిన కొన్ని మస్జిద్‌ల అందమైన దృశ్యాలు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
badartel001@gmail.com

Registered With The Registerar Of The News Papers For India At No: PUNTEL/2016/68817

هفت روزہ بدر قادیان

Weekly **BADAR** Qadian

Qadian - 143516 Distt. Gurdaspur (Pb.) INDIA

Vol. 6. Thursday, 04-11, MAR 2021, Issue No. 9-10.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile : +91 99153 79255
e -mail:managerbadrqnd@gmail.com
SUBSCRIPTION
ANNUAL: Rs.500/-

**మసీహ్ మౌవూద్ దిమిష్కస్‌కు తూర్పు దిశలో ఉన్నటువంటి మినారహ్ వద్ద అవతరించునని హదీస్‌లో ప్రస్తావించబడింది.**

**ఓ మిత్రులారా! హదీస్‌లలో పేర్కొన్నట్లుగా మసీహ్ మౌవూద్ కాలపు జ్ఞాపకార్థం ఈ మినారహ్‌తుల్ మసీహ్‌ని నిర్మించడం జరిగింది.**

**ఈ మినారహ్ తుల్ మసీహ్ కూడ దిమిష్కస్‌కు తూర్పు దిశలోనే నిర్మించబడింది.**



సయ్యుదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పినారు:-

" ఓ మిత్రులారా! హదీస్‌లలో పేర్కొన్నట్లుగా మసీహ్ మౌవూద్ కాలపు జ్ఞాపకార్థం మరియు ఖుర్‌ఆన్ షరీఫ్‌లో పేర్కొనబడిన సూక్తి సుబ్ హానల్లజీ అస్రా బి అబ్‌దిహీ లైలన్ మ్మినల్ మస్జిదిల్ హరామి ఇలల్ మస్జిదిల్ అఖ్సా ల్లజీ బారక్‌నా హౌలహు లో ఉన్నటు వంటి భవిష్యవాణి అదే విధముగా " మసీహ్ మినారహ్ వద్ద అవతరించును" అని హదీస్‌లలో ఉన్నటు వంటి భవిష్యవాణి కూడ పూర్తిగావించబడుటకు ఈ మినారహ్‌తుల్ మసీహ్‌ని నిర్మించడం జరిగింది. దిమిష్కస్ అనే ప్రస్తావనను అహదీస్‌లలో ముస్లిం పేర్కొన్నారు. అందుకు గల కారణం ఏమనగా, త్రైత్రీక దైవాల సిద్ధాంతానికి పునాధి దిమిష్కస్‌లోనే పడింది. కావున ఆ త్రైత్రీక దైవాల సిద్ధాంతాన్ని చేరిపివేసి మరల ఏకేశ్వరుడి వైభవాన్ని ప్రపంచంలో స్థాపించు లక్ష్యముతో మసీహ్ మౌవూద్ ఆ ప్రాంతంలో అవతరించును. కావున ఈ విశ్వాసం కొరకే మసీహ్ అవతరించునట్టి మినారహ్ దిమిష్కస్‌కు తూర్పు దిశలో ఉండును. ఈ విషయం నూటికి నూరుశాతం సత్యమే. ఎందుకనగా పంజాబ్ రాష్ట్రములో గుర్దాస్ పూర్ జిల్లాలో ఉన్నటు వంటి ఖాదియాన్ దిమిష్కస్‌కు పూర్తిగా తూర్పు దిశలో ఉన్నది. ఖాదియాన్‌కు లాహొర్ దక్షిణం మరియు పశ్చిమ దిశల మధ్య ఉన్నటు వంటి కోణలో అనగా నైరుతిలో ఉన్నది. కావున దీని ద్వారా స్పష్టముగా తెలియునది ఏమనగా, ఈ మినారహ్‌తుల్ మసీహ్ కూడ దిమిష్కస్‌కు పూర్తి తూర్పు దిశలో ఉన్నది. కావున ప్రతి సత్యాన్వేషకుడు దిమిష్కస్ అనే పదానికి ఉన్న ఆంతర్యమును బాగా పరిశీలించాలి. ఎందుకనగా మసీహ్ మౌవూద్ దిమిష్కస్ నుండి తూర్పు దిశలో అవతరించును అని పేర్కొనడం జరిగింది. ......... మన వ్యతిరేకులు ఈ దిమిష్కస్ అనే హదీస్‌ను పదే పదే చదివినచో బాగుంటుంది. వారు ఈ హదీస్‌ను కేవలం ఒక కథనముగానే అర్థం చేసుకున్నారు. కాని గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా, అది కథకాదు. అల్లాహ్ తాలా వ్యర్థ ప్రాయసాలు చేయడు. వాస్తవానికిహదీస్ పదాలను గమణించినచో ముందుగా దిమిష్కస్‌ను ప్రస్తావించి ఆ తరువాత తూర్పు దిశలో ఒక మినారహ్ అని పేర్కొనడం జరిగింది. ఇందులో కూడ ఒక అద్భుత ఆంతర్యము గలదు. ఆ ఆంతర్యమును మేము ఇప్పుడు తెల్పినాము. అనగా త్రైత్రీక దైవ సింద్ధాంతానికి పునాధి దిమిష్కస్‌లోనే పడింది. .......ఈ గొప్ప అన్యారాధన భావజాలపు పంట ముందుగా దిమిష్కస్‌లోనే పెరిగింది, ఫలించింది. ఆ తరువాత ఈ విషం నాలువైపులకు వ్యాపించినది. మానవున్ని దేవునిగా ప్రకటించు పునాధి రాయిని ముందుగా దిమిష్కస్‌లోనే ప్రతిష్టించారు. ఈ విషయం అల్లాహ్ తఅలాకు కూడ తెలుసు. అందుకే దైవపౌరుషం ఆ అసత్య సిద్ధాంతాన్ని నామరూపాలు లేకుండా చేయుటకు ఆ కాలంను ప్రస్తావించిన సమయంలో దేవుడు ముందుగా దిమిష్కస్ పేరును ప్రస్తావించి, ఆ తరువాత మసీహ్ యొక్క మినారహ్‌ను ప్రస్తావించాడు. అనగా అతని తేజస్సు బహిర్గతమయ్యే ప్రాంతం దిమిష్కస్‌కు తూర్పు దిశ అని అర్థం. అంతేగాని ఈ మినారహ్ దిమిష్కస్ సరిహద్దు ప్రాంతంలోపలే ఉండునని పై వాక్యపు అర్థం కాదు. కాని దురదృష్టవశాత్తు దిమిష్కస్‌లోనే ఉంటుందని అందరు భావించారు. ఇప్పుడు ఆ మొత్తం వ్యాక్యము యొక్క అర్థం ఏమిటనగా, మసీహ్ మౌవూద్ యొక్క తేజస్సు సూర్యుని వలే దిమిష్కస్‌కు తూర్పు దిశలో వెలువడుతూ పశ్చిమ దిశలో ఉన్న అంధాకారమునును దూరం చేయును. ఇది ఒక సృజానాత్మకమైన సంకేతం. ఎందుకనగా మసీహ్ అవతరించునట్టి మినారహ్ దిమిష్కస్‌కు తూర్పు దిశలో ఉండునని నిర్ధారించడం జరిగింది. దిమిష్కస్ ప్రజలు వారి త్రైత్రీక దైవ సిద్ధాంతమును దిమిష్కస్‌కు పశ్చిమ దిశ నుండి ప్రారంభించారు. అందుకే మసీహ్ మౌవూద్ అవతరించునప్పుడు సూర్యుని వలే తూర్పు దిశ నుండి తేజస్సును విరజిమ్ముతూ బహిర్గతమవును. వారికి భిన్నముగా పశ్చిమ దిశలో ఉన్నటు వంటి త్రైత్రీక మృత దైవసిద్ధాంత దీపము రోజు రోజుకు కనుమరుగు అయిపోవును అని వారి అవతరణ కాలమును గూర్చి భవిష్యవాణి చేశారు. ఎందుకనగా దైవ గ్రంథాలలో తూర్పు దిశ నుండి వెలువడుటను సూర్య సంకేతముగా మరియు పశ్చిమ దిశకు ప్రాయాణించుటను క్షీణ సంకేతముగా పేర్కొనడం జరిగింది. (మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి 3, పుట 287-294).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz